RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 13 || సంచిక : 25 || ఆదిలాబాద్ || మంగళవారం, మే 27, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) రజతోత్సవ సంబురాల పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ తదితరులు

# విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా

- దేశ చరిత్రలోనే ఓ రికార్డు
- ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ :విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో Npdcl పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో నరేష్




శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా మరియు కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు , మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు.

విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన NPDCL CMD వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్తు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ముఖాముఖి

- లబ్ధిదారులే నిర్మాణకర్తలు
- ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు

హైదరాబాద్ : "ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. 10 -15 సంవత్సరాల నుంచి గుడిసెలు, రేకుల షెడ్డుల్లోనే ఉంటున్నాం. పిల్లలు పెద్ద అవుతున్నారు. సరిపోవడం లేదు. ఉన్నదాంట్లోనే సర్దుకుంటున్నాం. ఎన్నో ఏండ్ల నుంచి కిరాయి ఇంట్లో ఉంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది. స్లాబ్ వేసుకున్నాం. నాలుగు లక్షల రూపాయిలు ఇచ్చారు. కొద్దిరోజుల్లో ఇంటి పనులు పూర్తిచేసుకుంటాం. మా గృహ ప్రవేశానికి సిఎం రేవంత్ రెడ్డి సార్‌ను తీసుకొని మీరు రావాలి సార్.. మీరు వస్తే జొన్న రొట్టెలు పెడతాం యాటను కూడా కోస్తాం.. రేవంత్ రెడ్డి సార్ మీరందరరూ తినే సన్నబియ్యం మాకు కూడా ఇస్తుండు. ఆ బియ్యంతో భోజనం పెడతాం." "ఇది రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల మనోగతం".. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయం నుంచి ఇందిరమ్మ లబ్దిదారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గంటన్నర పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్దిదారుల వ్యక్తం చేసిన మనోగతం..ఖమ్మం జిల్లా- ఉమ ఇందిరమ్మ ఇల్లు వచ్చింది .. చాలా సంతోషంగా ఉంది. బేస్‌మెంట్ , గోడలకు ఇప్పటి వరకు రూ.2 లక్షలు ఇచ్చారు. స్లాబ్ కూడా వేశాము. సొంత ఇల్లు ఉండాలన్న మా కోరికను రేవంత్ రెడ్డి సార్ తీర్చారు.

లక్ష్మి- కొడంగల్, బొమ్మరాస్ పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డాం. రేవంత్ రెడ్డి సార్ ఇల్లిచ్చిండు. మీరు డబ్బులిస్తున్నారు. ఇవాళ కూడా స్లాబ్‌కు రూ. 2 లక్షలు వచ్చినయ్. రేవంత్‌రెడ్డి సార్ ను తీసుకొని మీరు గృహ ప్రవేశానికి రావాలి సార్. యాటను కోస్తా , సిఎం సార్ ఇస్తున్న సన్నబియ్యంతో భోజనం పెడ్తా. తప్పకుండా రావాలి సార్

సుభావతి - నిర్మల్ జిల్లా

కలలో కూడా ఇల్లు వస్తుందనుకోలేదు. ఇద్దరు పిల్లలు .ఆడపిల్లను లా చదివిస్తున్నా. మగ పిల్లాడ్ని బిటెక్ చదివిస్తున్నా. గుడిసెలో ఉంటున్నాం. ఆ రేవంత్ రెడ్డి సార్ దేవుడిలా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిండు. ఆ ఇంటికి మీరు వచ్చి రిబ్బన్ కట్ చేయాలి.లబ్దిదారులే నిర్మాణకర్తలుఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులుపేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు చురుకుగా సాగుతున్నాయని త్వరలో గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటారని పేదింటి ఆడపడుచుల ఆహ్వానాన్ని స్వీకరించి వీలైన చోట్ల గృహ ప్రవేశానికి వెళ్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈనెల 19వ తేదీ నుంచి ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 14.44 కోట్ల రూపాయిలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు ఇందులో 7,824 ఇండ్లు బేస్‌మెంట్,895 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 64 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని



ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్దిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్దిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం. రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయిన 5,682 ఇండ్లకు లక్ష చొప్పున రూ. 56.82 కోట్లు, గోడలు పూర్తి అయిన 497 ఇండ్లకు రూ. 2లక్షల చొప్పున రూ. 9.94 కోట్లు, స్లాబు పూర్తయిన 33 ఇండ్లకు 4లక్షల చొప్పున రూ. 1.32 కోట్లు విడుదల చేశామన్నారు. మొత్తంగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ. 68.08 కోట్లు అందజేశామని తెలిపారు. గత సోమవారం మే 19 తేదీనాటికి బేస్మెంట్ పూర్తయిన 5140 ఇండ్లకు రూ. 51.40 కోట్లు అందజేశామని, ఈరోజున 1072 ఇండ్లకు రూ. 10.72 కోట్లు విడుదల చేశామన్నారు. దీంతో ఇంతవరకు బేస్మెంట్ పూర్తయిన 6212 ఇండ్లకు రూ.62.12 కోట్ల రూపాయిలను లబ్దిదారులకు అందజేశామన్నారు. గోడలు పూర్తయిన ఇండ్లకు సంబంధించి గత సోమవారం వరకు 224 ఇండ్లకు రూ.2.24 కోట్లు విడుదల చేయగా ఈరోజు 306 ఇండ్లకు రూ. 3.06 కోట్లు విడుదల చేశామన్నారు. స్లాబులు పూర్తయిన 33 ఇండ్లకు ఈ రోజునచ రూ. 0.66 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వం యొక్క పర్యవేక్షణ ఉంటుందేతప్ప నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదు. లబ్దిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్దిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్దిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.

# ఎనిమిది రాజ్యసభ స్థానాలకు వచ్చే నెల 19న పోలింగ్




న్యూ ఢిల్లీ మే 26 : రెండు రాష్ట్రాల్లో ఖాళీ కాబోతున్న ఎనిమిది రాజ్యసభ స్థానాల కు వచ్చే నెల 19న పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగియగానే అదేరోజు ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.

అసోం లో రెండు, తమిళనాడు లో ఆరు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి.అసోంలో రాజ్యసభ సభ్యులు రంజన్ దాస్, బీరేంద్ర ప్రసాద్ బైస్యల పదవీకాలం జూన్ 14న ముగియనుంది. అదేవిధంగా తమిళనాడులో ఆరుగురు సభ్యులు అన్బుమణి రామదాస్, ఎం షణ్ముగం, ఎన్ చంద్రశేగరన్, ఎం మహ్మద్ అబ్దుల్లా, పీ విల్సన్, వైకో జూలై 24న పదవీ విరమణ చేయనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జూన్ 2న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.నామినేషన్‌ల దాఖలుకు జూన్ 9 వరకు గడువు ఇవ్వనున్నారు. జూన్ 10 నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. అభ్యర్థిత్వాన్ని వదులుకోవడానికి తుది గడువు జూన్ 12. జూన్ 19న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 23తో ఈ రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియనుంది.

# ఉపందుకుంటున్న కోటి బీసీల సభ్యత్వ నమోదు..

- స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనడానికి బీసీలు సిద్ధంగా ఉండాలి..
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును అమలు పరచి ప్రభుత్వం నిబద్ధతను చాటాలి.
- కేంద్ర కార్యాలయంలో కొనసాగుతున్న జిల్లాలవారీ ముఖ్య నాయకుల క్రియాశీలక సభ్యత్వాలు..
- బీసీల సంఘటిత శక్తితో రాష్ట్రంలో సమానత్వాన్ని సాధిస్తాం..
- దాసు సురేశ్ ,వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ : కోటి సభ్యత్వాల కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత పరచడానికి సోమవారం బాగ్ లింగంపల్లిలో పలు జిల్లాల ముఖ్య నాయకులు వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ తో సమావేశమయ్యారు.. కోటి బీసీల సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన విధానాలను విశ్లేషించారు..స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనడానికి బీసీలు సిద్ధంగా ఉండే విధంగా జిల్లాల భాద్యులు చొరవ చూపాలన్నారు.. జిల్లాలవారీ ముఖ్య నాయకులకు క్రియాశీలక సభ్యత్వాలను అందించారు.. తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా ప్రతిష్టాత్మకంగా "బీసీల కోటి సభ్యత్వ నమోదు" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామన్నారు..బీసీ రాజ్యాధికార సాధన కోసం మొదటి విడతగా పది లక్షల మంది కార్యకర్తల సభ్యత్వ నమోదును జూన్ నెల చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. గ్రామ,వార్డు,మండల,బస్తీ పట్టణ ,నియోజకవర్గ, జిల్లాలా వారీగా సభ్యత్వాల నమోదు కొనసాగుతున్నదనీ తదనంతరం ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీలు ,

మండలాలు , నియోజకవర్గాల వారీగా పటిష్ట కమిటీల నిర్మాణం చేపట్టనున్నామని తెలియాచేసారు. 15 సంవత్సరాలు పైబడిన ప్రతీ బీసీ బిడ్డకు సభ్యత్వ నమోదు అందుబాటులో ఉండనున్నదనీ, ఆన్లైన్లో కూడా సభ్యత్వ నమోదు ఫ్రీ గా చేసుకునే వెసులుబాటు కల్పించామని దాసు సురేశ్ పేర్కొన్నారు.. క్రియాశీలక నాయకులకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించనున్నామనీ.. బీసీలకు నాయకత్వం చేపట్టాలనే ఆసక్తి కలిగిన యువ నాయకులకు,మహిళలకు అన్ని కమిటీలలో అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును అమలు పరచి కామారెడ్డిలో కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధిరామయ్యతో చేయించిన ప్రకటనను ప్రభుత్వం నిబద్ధతతో నిలుపుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కోటి సభ్యత్వాల నమోదు ప్రోగ్రామ్ కన్వీనర్ వైద్య రాజగోపాల్ , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ , వరంగల్ జిల్లా ఇంచార్జి వంగ రవి,ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా ఇంచార్జి దేవి ,గోవిందుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సమస్యలను పరిష్కరించడం కోసం ప్రీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్ మే 26 : బస్తీలు, కాలనీల్లో చెత్త సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశుభ్రకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఎన్‌బీటీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను మేయర్ ప్రకటించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా బంజారాహిల్స్ వార్డులోని అన్ని బస్తీలు, కాలనీల్లో14 మంది సభ్యులతో కూడిన బృందాలు పర్యటించి చెత్తకుప్పలు తొలగించడం, నిర్మాణ వ్యర్థాలను తొలగించేలా అవగాహన కల్పించడం, దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించనున్నారని అన్నారు.

## అప్రమత్తంగా ఉండి.. జాగ్రత్తలు తీసుకోవాలి: ఐసిఎంఆర్ చీఫ్

న్యూఢిల్లీ: ప్రపంచదేశాలను గడగడలాడించిన కోవిడ్ మళ్లీ భారత్‌లో వ్యాపిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 1009 క్రియాశీల కేసులు ఉన్నాయి. వారం వ్యవధిలో 750 మంది కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బాహల్ కీలక సూచనలు చేశారు.కరోనా కొత్త వేరియంట్ల పట్ల ప్రజలు భయాందోళన పడాల్సిన అవసరం లేదని చెప్పిన ఆయన.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాయని తెలిపారు. తన అభిప్రాయం ప్రకారం ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిఎంఆర్ (%×జవీ=%) చీఫ్ సూచించారు.

# తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

హైదరాబాద్ : తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎదుట సోమవారం రైతులు, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నాకు దిగారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యంతో కొనుగోల ప్రక్రియ మందకొడిగా సాగుతోందదని ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ శ్రీశైలం=హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్‌కి తీసుకువచ్చిన ధాన్యాన్ని నెలలకొద్దీ కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం



చేశారు. అకాల వర్షానికి ధాన్యం తడిసి మొలకెత్తుతున్నాయని, వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల సర్కార్ అంటూ గొప్పలు చెప్పుకుంటున్నా వారిని పట్టించుకోవడంలేదంటూ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్య నాయక్ ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఆమనగల్లు సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు వెంకటేష్, సీతారాం రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. ఒకానొక విషయంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పత్య నాయక్, పార్టీ శ్రేణులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల ధర్నా నేపథ్యంలో శ్రీశైలం=హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పోలీస్ స్టేషన్‌లో ఉన్న పత్యా నాయక్‌ను కల్వకుర్తి మాజీ ఎంఎల్ఏ జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, బిఆర్ఎస్ కడ్తాల్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ ఎంపిటిసి సరిత పంతు నాయక్, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్ తదితరులు పరామర్శించారు.

# సంపాదకీయం

## కౌలు రైతులపై శీతకన్ను

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులు (%ఖీఖీఏవిఠం%) తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. భూమిపై కౌలు హక్కులు లేకపోవటం వలన ప్రభుత్వ పథకాలకు, పంట నష్ట పరిహారాలకు, సంస్థాగత రుణాలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా కౌలు భూమిని పొందటం భూకామందుల ఇష్టాలపై ఆధారపడవలసి వస్తున్నది. భారతదేశం వ్యవసాయిక దేశమని, వ్యవసాయం దేశానికి ఆయువు పట్టని పాలక పార్టీలతోపాటు ప్రతిపక్ష పార్టీలు నిత్యం ఉపన్యాసాలు ఇస్తున్నారు. నేటికీ అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం పరిస్థితి, వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం ఎడల పాలక పార్టీలు అనుసరిస్తున్న విధానాలు నేడు దేశంలో, రాష్ట్రంలో చర్చించాల్సిన అంశంగా ఉంది. వ్యవసాయానికి సేద్యపు భూమి పునాదిగా ఉంది. ఆ భూమి సేద్యం చేసే వారి వద్ద ఉండా లేక సేద్యం చేయని వారి వద్ద బందీగా ఉందా అన్నదే కీలక అంశం. ఈ అంశమే వ్యవసాయ రంగం స్వరూపాన్ని తెలియచేస్తుంది. అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా భూసంబంధాల్లో మౌలిక మార్పులు జరగలేదు. భూసంస్కరణ చట్టాలు పేదలకు భూములు పంచడంలో విఫలమై అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సేద్యం చేసి పంటలు పండించే కౌలుదారులు, పేదరైతులకు సాగు భూమి లేదు. సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ జరిగింది. ఫలితంగా సేద్యం పై మక్కువ ఉన్న పేదల భూకామందుల వద్ద భూమిని కౌలుకి తీసుకుని కౌలు దారులుగాను మరి కొందరు కూలీలుగా మారి భూకామందుల దోపిడీకి గురవుతున్నారు.

అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో గ్రామీణ జనాభాలో 35% కౌలు రైతులే. కౌలుదారుకి సాగుదారుగా గుర్తింపు లేని పరిస్థితిలో దేశంలోని అనేక రాష్ట్రాల్లో హక్కుల కోసం,సేద్యపు భూమి కోసం కౌలు రైతులు, గ్రామీణ పేదలు అందోళనా పోరాటాలు చేశారు. ఈ పోరాటాలు కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్ రూపం తీసుకున్నాయి. వాటిల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కౌలుదారీ సంస్కరణలు, భూసంస్కరణలు చేపట్టక తప్పలేదు. కేంద్ర ప్రభుత్వ కౌలుదారీ సంస్కరణల్లో భాగంగా 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం చేయబడింది. ఈ చట్టానికి ముందు వరుసగా ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్న వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి వారికి భూమిపై హక్కులు కల్పించారు. సేద్యపు అవసరాల కోసం భూమిని తనకా పెట్టే హక్కు కూడా చట్టం కల్పించింది. నిబంధనల ప్రకారం కౌలు చెల్లించినంత కాలం కౌలుదారుగా కొనసాగుతాడు. కౌలు దారుకి కల్పించిన హక్కులతోపాటు భూయజమాని సొంత సేద్యం చేసుకునే హక్కు చట్టం కల్పించబడింది. దీన్ని భూ యజమానులు భూకామందులు సాకుగా తీసుకుని 'సొంత సేద్యం' పేరుతో భూమి నుంచి కౌలుదారులను తొలగించారు. చివరికి కౌలు విధానం రాత పూర్వకం నుండి నోటి మాటకు మారింది. కౌలు రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. ఆవిధంగా కౌలుదారీ చట్టం నిరుపయోగంగా మారింది. 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం వచ్చింది. దేశంలోని రాష్ట్రాల సరిహద్దులు మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంగా ఏర్పడింది. 1956 లో ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం ఆనాటి ప్రభుత్వం చేసింది. ఇది ఆంధ్రా ప్రాంతానికి పరిమితం. తెలంగాణలో 1950 కౌలుదారీ చట్టమే అమల్లో ఉంది. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో తెచ్చిన కౌలుదారీ చట్టంలో లైసెన్స్ పొందిన కౌలు రైతులకు సంవత్సర ప్రాతిపదికన అర్హత కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణలో అప్పటికి ఉన్న 17.4 లక్షల కౌలు రైతుల్లో 6.8 లక్షల మంది అర్హత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా 2011- 12లో 5.1 లక్షల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. 2012-13లో 4.1 లక్షల మంది కౌలుదారులకే కార్డులు పరిమితమయ్యాయి. ఈ కార్డులు కూడా బ్యాంకుల నుంచి కౌలు రైతులకు పంట రుణాలు అందించలేక పోయాయి. అందుకు కారణం రైతుల అనుమతి పత్రం లేకపోవటమే. ఈ చట్టం కూడా కౌలు రైతులను మభ్యపెట్టి వారి సమస్యలను పక్కదారి పట్టించేందుకు తెచ్చిందే. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన కెసిఆర్ అసలు కౌలు రైతులనే గుర్తించలేదు. ఇది ఫ్యూడల్ అహంకారంనుంచి వచ్చిందే. రేవంతరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల పరిష్కార విధానాలు చేపట్టలేదు. తెలంగాణలో 2021 -22లో వ్యవసాయ గణాంకాల లెక్కల ప్రకారం 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం కమతాల సంఖ్య 64 లక్షలు. అందులో దాదాపు 22 లక్షల కమతాలు కౌలు రైతులవే. వారి సాగు చేస్తున్న భూమి 42% గా ఉంది. ప్రతి ముగ్గురు రైతుల్లో ఒకరు కౌలురైతే. 91% కౌలు చెల్లింపు నగదు రూపంలో ఉండగా, 7.5 శాతం పంట రూపంలో చెల్లిస్తున్నారని, 38.3% ఒప్పంద సమయంలోనే పూర్తిగా కౌలు చెల్లిస్తుంటే, 20.5% సగం కౌలు ముందు సగం తర్వాత చెల్లిస్తున్నారని, 41% కౌలు పంట కోతల తర్వాత చెల్లిస్తున్నారని రైతు స్వరాజ్ వేదిక సర్వే తెలియచేస్తున్నది. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య, కౌలు భూమి విస్తీర్ణం నిరంతరం పెరుగుతూ ఉంది. అత్యధిక కౌలు రైతులు ముందుగానే కౌలు డబ్బులు చెల్లించి భూమి సాగు చేస్తున్నారు. పంట నష్టపోయిన సందర్భంలో ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోతున్నారు. భూమిని కౌలుకు ఇవ్వటం ప్రోత్సహించాలని ప్రపంచ బ్యాంక్ చెప్పినందుకు భారతదేశ రాష్ట్ర ప్రభుత్వాలు, భూసంస్కరణల అమలు జరపకుండా భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నారు. దీన్ని సమర్థించుకోవటానికి చిన్న కమతాల వ్యవసాయం లాభదాయకం కాదని, ఉత్పాదక పెరగదనే ప్రచారం ప్రారంభించారు. వాస్తవాలు చిన్న కమతాల వల్లే ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని అనేక సర్వేలు వెల్లడించాయి. మోడీ ప్రభుత్వ సూచనల మేరకు నీతిఆయోగ్ భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం మెరుగు పరచటం కోసమంటూ 2016లో వ్యవసాయ భూమి కౌలుపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్పులకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. ఈ నమూనా చట్టంలో పేర్కొనబడింది అన్ని రకాల సహాయాలకు కౌలురైతులు అర్హులు అయ్యే విధంగా చట్టం రూపొందించినట్లు చెప్పింది. యజమానికి పూర్తి భద్రత కల్పిస్తూ, కౌలు రైతుకు భూమిపై ఎటువంటి హక్కు ఉండదని, దీర్ఘకాలికంగా భూమిని కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమిని పొందలేరని, ఎలాంటి సమయంలోనైనా కౌలుదారుని ముందుగా హెచ్చరించి కౌలు రద్దు చేసుకోవచ్చని నమూనా చట్టంలో పేర్కొన్నారు. భూపంపిణీ గురించి చట్టంలో ప్రస్తావనే లేదు.

గత కౌలుదారీ చట్టాల్లోనూ, నీతిఆయోగ్ నమూనా చట్టంలో గాని కౌలురైతుకు ఎటువంటి హక్కులు లేవు. భూయజమాని ఇష్టాయిష్టాలపై భూమి కోసం కౌలు రైతు ఆధారపడి ఉండాలి. ఇలాంటి చట్టాలు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించవు. మానవ మనుగడకు వ్యవసాయం ప్రధాన జీవనాధారం. అలాంటి వ్యవసాయంలో ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతాంగం పరిస్థితి ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సేద్యపు ఖర్చులు ఎక్కువ కావటం, అందుకు అనుగుణంగా పంటలకు ధరలు లభించకపోవటం, సంస్థాగత రుణాలు అందక అధిక వడ్డీలకు అప్పులు చేయటం, ప్రభుత్వం ప్రకటించే పరిహారాలు అందకపోవటం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10% పైగా రైతు కుటుంబాలపై 1,53,113 ఉండగా, కౌలు రైతు కుటుంబాలు మాత్రం సగటున 2.70 లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నారు. ఇందులో రెండు లక్షలు ప్రైవేట్ వ్యక్తుల నుండి అధిక (24% నుండి 60% వరకు) వడ్డీలకు అప్పు తీసుకున్నారు. రైతుల ఆత్మహత్యల్లో కూడా కౌలు రైతుల సంఖ్య ఎక్కువగానే ఉంది. పాలక ప్రభుత్వాలన్నీ భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడుతూ పేద, కౌలు రైతుల వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ఉన్నాయి.

ప్రభుత్వాలు చేసిన కౌలు చట్టాలన్నీ అందుకు అనుగుణంగానే ఉన్నాయి. ఈ చట్టాలేవీ కౌలు రైతుల సమస్యలు పరిష్కరించలేక పోయాయి. ఈ వాస్తవాన్ని తెలంగాణ కౌలు రైతులు గమనించి సమగ్రమైన కౌలుదారీ చట్టం కోసం గత ఉద్యమాల స్ఫూర్తితో ఉద్యమించాలి.

# శనీశ్వర పూజతో అంతా శుభమే

"నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం! ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్" ! భారతీయుల జ్యోతిష శాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు మరియు కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్న గ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనై: క్రమతీతి అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృధ్ర వాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికరమయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూప బోతున్నాడో అని నిరూపించడానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమ ధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు వారి వారి కర్మ ఫలములను బట్టి జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపు కుంటారు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసుకో లేక, పార్వతీ దేవి తన కుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని బ్రహ్మ వైవర్త తదితరాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయునను పరిహాసమాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టు కున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినప్పప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగిపోతాయి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయ కారిగా ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

# నవయుగ వైతాళికుడు వీరేశలింగం

తెలుగులో తొలి నవల రచనకు నాంది పలికిన గొప్ప కవి ఆయన. మొదటి స్వీయ చరిత్ర రాసిన మహోన్నత వ్యక్తి ఆయనే. తెలుగులో తొలి ప్రహసనం వ్రాసింది కూడా ఆయనే. మొట్ట మొదటి వితంతు వివాహం జరిపించిన గొప్పతనం ఆయనదే. ఆయనే నవయుగ వైతాళికుడిగా ప్రఖ్యాత గాంచిన కందుకూరి వీరేశలింగం పంతులు.బాల్యవివాహాల రద్దుకోసం ఉద్యమించిన మహోన్నతుడు, గొప్ప సంఘ సంస్కర్త. మూఢ నమ్మకాలపై యుద్ధం ప్రకటించిన బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 రాజమండ్రిలో జన్మించారు. బ్రిటిష్ హయాంలో బాల్య వివాహాలను నిరసిస్తూ ఆయన పెద్ద ఎత్తున ఉద్యమమే నిర్వహించారు. దీంతోపాటు అనేక సంఘ సంస్కరణలకు పాటు పడ్డారు. సామాజిక దురాచారాల నిర్మూలన కోసం నిరుప మానంగా కృషి చేశారు. ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన కందుకూరి, బాల్య వివాహాలు రద్దు కోసం ఉద్యమిస్తూనే .. వితంతు వివాహాలు జరిపించాలని కోరేవారు. దేశంలో మొదటి వితంతు వివాహం జరిపింది ఆయనే. సాహితీ వ్యాసంగంలోనూ విశేషంగా కృషిచేశారు కందుకూరి వీరేశలింగం పంతులు. బహుముఖ ప్రజాశాలి అయిన కందుకూరి. మొట్టమొదటి సహవిద్యా పాఠశాలను కూడా ప్రారంభించారు. తెలుగులో తొలి నవల వ్రాసింది. మొదటి స్వీయ చరిత్ర రాసింది కూడా ఆయనే. అంతేగాక తొలి ప్రహసనం కూడా కందుకూరి చేతినుంచి జాలువారింది. కందుకూరి జయంతిని నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటారు. జాతికి నవయుగ వైతాళికుడు, సంఘ సంస్కర్త, మన తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి . సంఘ సంస్కరణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు,తెలుగు సాహితీ వ్యాసంగంలోనూ నిరుపమానమైన కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. యుగకర్త గా, హేతువాదిగా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా అనేక విషయాలలో ఆంధ్రులకు ఆయన ఆద్యుడు, ఆరాధ్యుడు. తెలుగు కవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తి. విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు రచయిత. ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజం స్థాపకులు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశారు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పని చేసారు. తాము నమ్మిన సత్యాన్ని, సిద్దాంతాన్ని తు.చ. తప్పకుండా పాటించిన ఆదర్శ వ్యక్తి. యుగకర్త గా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఆంధ్ర సమాజాన్ని సంస్కరణాల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం. ఆయన చేసిన ఇతర సంస్కరణా కార్యక్రమాలొక ఎత్తు, వితంతు పునర్వివాహాలొక ఎత్తు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని విస్తృత ప్రచారం చేసారు.వీరేశలింగం హేతువాది. ఆయన జీవితం సంఘసంస్కరణ, సాహిత్య కృషి రెండింటితో పెనవేసుకు పోయింది. ప్రభుత్వంలోని అవినీతిని ఏవగించుకుని ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాన్ని, అబద్ధాలు ఆడక తప్పదని న్యాయవాద వృత్తిని వదులుకున్న వ్యక్తి అటువంటి దురాచారాలపై ధ్వజమెత్తి, తన సంస్కరణా భిలాషను నిరూపించు కున్నారు. ఉన్నత విద్యానంతరం వీరేశలింగం అధ్యాపక వృత్తిని చేపట్టారు. రాజమండ్రి, కోరంగి, ధవళేశ్వరం, మద్రాసులలోని పాఠశాలల్లో పని చేశారు. అధ్యాపకుడిగా పనిచేస్తుండడంతో 'పంతులు'గారని, వీరేశలింగం పంతులుగారని ప్రాచుర్యం పొందారు. సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి 1876లో ఉపాధ్యావృత్తి నుండి జర్నలిస్టుగా మారి 'వివేకవర్ధిని' అనే మాసపత్రికను ప్రారంభించారు. మొదట ఈ పత్రిక మద్రాసు నుండి వచ్చేది. తర్వాత కొంతమంది స్నేహితులతో కలిసి, రాజమండ్రి లోనే సొంత ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి పత్రికను నిర్వహించారు.ఆ రోజుల్లోనే లంచగొండితనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు%ెొ% ఇలా ఎన్నో అన్యాయాలు సమాజంలో జరుగుతుండేవి. వాటిపైకి తన పత్రిక 'వివేకవర్ధిని'ని ఆయన ఎక్కుపెట్టారు. ఉపన్యాసాలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా, ఆచరణాత్మకంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. తొలి వితంతు పునర్వివాహాన్ని 11 డిసెంబర్ 1881న తన ఇంట్లోనే జరిపించారు. నవల, వ్యాసం, ఉపన్యాసం, విమర్శ వంటి ప్రక్రియలకు ఆద్యులు. తెలుగులో వచ్చిన తొలి సాంఘిక నవల 'రాజశేఖర చరిత్ర' (1878) పంతులు గారు రాసిందే. సంఘసేవలో వీరేశలింగం ఎంత కృషి చేసారో, సాహిత్యం లోనూ అంతే కృషి జరిపారు. చదువుకునే రోజుల్లోనే రెండు శతకాలు రాసాడు. పత్రికలకు వ్యాసాలు రాస్తూ ఉండేవారు. వివేకవర్ధనిలో సులభశైలిలో రచనలు చేసేవారు. వ్యావహారిక భాషలో రచనలు చేసిన ప్రథమ రచయితలలో ఆయన ఒకరు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో అద్వితీయ ప్రతిభ కలవారు కందుకూరి. ఆయన 130కి పైగా గ్రంథాలు రాసాడు. అన్ని గ్రంథాలు రాసిన వారు తెలుగులో అరుదు. సాంఘిక దురాచారాలను సంభాషణాత్మకంగా, వినోదాత్మకంగా విమర్శించే ప్రహసనాల వంటి ప్రయోగానికి వీరేశలింగమే ఆద్యుడు.ఆంధ్ర సమాజాన్ని సంస్కరణల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం 1919 మే 27 న మరణించారు. వీరేశలింగం గొప్ప సంస్కర్తే కాదు, గొప్ప కవి, రచయిత. తెలుగు సాహిత్యంలో ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ లేదు. ఆయన రచనలు, కవిత్వాల్లో కూడా అభ్యుదయ భావాలు నిండి ఉండేవి. తెలుగు సాహిత్యంలో ఆయనకు సమున్నతమైన స్థానం ఉంది. నవలలు, కథలు, వ్యాసాలు అన్ని రకాల సాహితీ ప్రక్రియల్లో వీరేశలింగం గారు తన దైన ముద్ర వేశారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకూ వీరేశలింగం ఉంటారు. సంస్కరణోద్యమం ఉన్నంత వరకూ ఆయన పేరు చిరస్థాయిలో నిలుస్తుంది. ఆయన వ్యక్తి కాదు,గొప్ప వ్యవస్థ అనేది నూటికి నూరుపాళ్లు నిజం.

# సాహిత్య చరిత్రలో వెలుగు దీపం

తెలుగు సాహిత్య ప్రపంచంలో దీపాల పిచ్చయ్య శాస్త్రి (1894 - 1983) ఒక అద్భుతమైన పాండిత్యమూర్తి, సాహిత్య విమర్శకులు, కవి, అనువాదకులు. ఆయన సాహిత్య సేవ, విమర్శనాశక్తి, భాషా పరిశీలన, భక్తిరస కవిత్వం, శాస్త్రీయమైన రచనలతో తెలుగు సాహిత్యాన్ని ఒక కొత్త దిశలో నడిపించారు. 1894 మే 27న గుంటూరు జిల్లా బొమ్మరాజు పల్లె (కొన్ని ఆధారాల ప్రకారం కూచిరాజు పల్లె) గ్రామంలో వెంకట నరసయ్య, సరస్వతమ్మ దంపతులకు జన్మించిన శాస్త్రి బాల్యంలోనే అసాధారణ జ్ఞాపకశక్తి కలిగి, తండ్రి వద్దే సంస్కృతాంధ్రాలు, వ్యాకరణం నేర్చుకున్నారు. చిన్నతనం లోనే సంగీతం లోని ప్రవేశం, వీణ వాద్యంలో నైపుణ్యం, పద్యగానం విద్యార్థిగా తిరుపతి వేంకట కవుల ప్రభావం ఆయనను ఆశువుగా పద్యాలు చెప్పగలిగే స్థాయికి తీసుకు వెళ్ళింది. వినుకొండలో ప్రాథమిక విద్యతో పాటు గుర్రం జాషువాతో స్నేహం ఏర్పడింది. తిరుపతి వేంకట కవులు 1912లో వినుకొండలో అవధానానికి వచ్చినప్పుడు పిచ్చయ్య శాస్త్రి పద్యాల ప్రతిభతో ఆకట్టుకొని ప్రశంసలు పొందారు. విద్యాభ్యాసంలో మద్రాసు విశ్వవిద్యాలయం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి, నెల్లూరు జిల్లా వెంకటగిరి మహారాజా కళాశాలలో 19 సంవత్సరాలు తెలుగు పండితులుగా పని చేశారు. సాహిత్య ప్రస్థానం కవిత్వంతో మొదలై, శాస్త్రీయ వ్యాఖ్యానాలు, విమర్శలు, సాహిత్య పరిశీలన వైపు మళ్లింది. విమర్శా రంగంలో ఆయనకు "విమర్శకాగ్రేసర" బిరుదు ఆంధ్ర సారస్వత పరిషత్తు ద్వారా లభించింది. భాషలోని లోపాలను నిర్భయంగా ఎత్తిచూపి, ఆంధ్రభాషా పరిశుద్ధత కోసం కృషి చేశారు. 1927లో వేదం వేంకటరాయ శాస్త్రి "మేఘసందేశ" వ్యాఖ్యానం లోని లోపాలను ఆంధ్రపత్రికలో విశ్లేషణ చేసి సంచలనం రేపారు. గిడుగు రామ్మూర్తి శాస్త్రి కూడా పిచ్చయ్య శాస్త్రి పాండిత్యాన్ని లేఖలో పొగిడారు. సూర్యరాయాంధ్ర నిఘంటువులో తప్పులను సవరించడం ద్వారా భాషా పరిశీలనలో ఆయనకున్న మక్కువను చాటారు. ఆయన రచనలు విస్తృతమైనవి. చిన్నతనంలోనే చాటు పద్యాలపై మక్కువతో "చాటు పద్య రత్నాకరము" (1917) సంకలనాన్ని వెలువరించారు. భక్తి ప్రధానమైన "భక్త కల్పద్రుమ శతకము" (1917) రచించారు. "కాలము", "భారతి", "సువర్ణ మేఖల", "గాలివాన", "ప్రణయ కుసుమము" వంటి కవితా సంపుటాలతో పాటు, "కుమార కథామంజరి", "దశకుమార చరిత్రము", "రఘు వంశము", "మేఘ దూతము" వంటి వచన అనువాదాలు చేశారు. భాస నాటకాలను తెలుగులోకి అనువదించడం ఆయన ప్రతిభకు ఉదాహరణ. "సాహిత్య సమీక్ష" వ్యాసాల సంపుటి, "సారంగధర-జితకాశి" వ్యాఖ్యానాలు, "కానన ప్రహసనము", "అరుణకిరణ" వంటి రచనలు ఆయన సాహిత్య విభిన్నతకు ప్రతీకలు.గుర్రం జాషువాతో చిన్ననాటి స్నేహం పిచ్చయ్య శాస్త్రి జీవితానికి ప్రత్యేక సంఘటన. జాషువా కవిత్వ రుచిని పిచ్చయ్య శాస్త్రి పరిచయం చేసినదని కూడా ప్రస్తావన ఉంది. జాషువా-పిచ్చయ్య శాస్త్రి జంటగా రచనలు చేయాలని ప్రయత్నించినప్పటికీ, అది కార్యరూపం దాల్చలేదు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1969లో శాస్త్రిని విశిష్ట సభ్యుడిగా గౌరవించింది. భాషాసంస్కృతులను కడదాకా ఊపిరిగా భావించి1983 అక్టోబర్ 17న కాలం చేసిన దీపాల పిచ్చయ్య శాస్త్రి... విశ్వనాధ, తుమ్మల, జాషువా, జంధ్యాల, పుట్టపర్తి, గడియారం వంటి కవి పండిత మూర్ధన్యుల సరసన నిలువదగిన ప్రజ్ఞులు. ఆయన సాహిత్య జీవితం తెలుగు పాండిత్యపు వైభవానికి ఒక ప్రకాశవంతమైన సాక్ష్యం. భక్తిరసంతో కూడిన రచనలు, భాషా పరిశీలనలోని సాహసం, విమర్శనాశక్తి, శాస్త్రీయత, సులభభాషా శైలి ద్వారా పిచ్చయ్య శాస్త్రి తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయ వ్యక్తిగా నిలిచారు. ఆయన రచనలు నేటికీ పాఠకులను, పరిశోధకులను ఆకట్టు కుంటున్నాయి. తెలుగు భాషా చరిత్రలో దీపాల పిచ్చయ్య శాస్త్రి ఒక వెలుగు చూపే దీపస్తంభంగా నిలిచిపోయారు.


# నవభారత నిర్మాత పండిత నెహ్రూ

హిందూ స్త్రీల దాస్య విముక్తికి, సమానత్వ సాధనకు కృషిచేసి సంఘ సంస్కరణ కర్తగా, స్వతంత్ర భారతావని సాంప్రదాయాలు, విధానాల రూపశిల్పిగా, నవభారత నిర్మాతగా, పేరెన్నిక గన్నారు చాచా నెహ్రూ. వివాహం కనీస వయస్సును, 12 నుండి 15 కి పెంచడం, సతులు... పతుల నుండి విడాకులు తీసుకుని ఆస్తి వారసత్వ హక్కు పొందడం, వరకట్న పద్ధతిని చట్టవిరుద్ధం చేయడం, దేశ తొలి ప్రభుత్వాధినేతగా, సమాజ సంస్కరణలలో సఫలీకృతులయ్యారు, జవహర్ లాల్. న్యాయవాదిగా పరిపూర్ణ రాజకీయవేత్తగా, రచయితగా, దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధానిగా, భారత రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన నెహ్రూ - గాంధీ కుటుంబ అ మూలపురుషుడిగా సుపరిచితుడు అయిన నెహ్రూ, నేటి ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ నగరంలో కాశ్మీరీ బ్రాహ్మణ వంశంలో, ధనిక కుటుంబంలో, ప్రముఖ న్యాయవాది మోతిలాల్ నెహ్రూ, స్వరూప రాణిల తొలి సంతానంగా నవంబర్ 14, 1989లో జన్మించారు. సోదరీమణులైన కృష్ణ విజయలక్ష్మి పండిట్ లతో పాటు, "ఆనంద భవన్" లో ఆంగ్ల సాంప్రదాయ శిష్ట పద్ధతులలో పెరిగారు. బాల్యంలోనే హిందీ, సంస్కృతాలు, భారత సారస్వత గ్రంథాల పఠనా సక్తులు అయినారు. ఇండియన్ సివిల్ సర్వీసులో అర్హత పొందాలని తండ్రి కోరికను అనుసరించి, ఇంగ్లాండ్ నందలి హారో వెళ్ళాడు. పాఠశాల విద్య అక్కడ పూర్తిచేసి, 1907లో, కేంబ్రిడ్జ్ లో ప్రవేశ పరీక్ష రాసి, జీవశాస్త్ర అధ్యయనానికి కళాశాలకు వెళ్ళి, 1910లో పట్టా పొందారు. అనంతరం న్యాయశాస్త్ర అ అధ్యయనానికి ఇన్నెర్ టెంపుల్ వెళ్ళి, 1912లో ఉత్తీర్ణుడై అక్కడే న్యాయవాద వృత్తి చేపట్టాడు. వెనువెంటనే భారతదేశానికి తిరిగి రావడం జరిగింది. 1919లో జలియన్వాలా బాగ్ దుర్ఘటనకు ప్రభావితుడై, కాంగ్రెస్ ఆధ్వర్యంలో, దేశ స్వాతంత్ర్య సంగ్రామానికి ఆకర్షితుడై, సంగ్రామంలో తన శక్తులు లోడ్డుటకు ఉద్యుక్తుడయ్యాడు. మొదట మోతిలాల్ నెహ్రూ కుమారుని నిర్ణయాన్ని వ్యతిరేకించినా, తర్వాత ఆయన సైతం సంగ్రామంలో భాగస్వామి అయినాడు. అనంతరం మహాత్ముని నమ్మిన బంటుగా నెహ్రూ గుర్తింపు పొందాడు. ఆ సమయంలో 9 ఏళ్ళు జీవితం అనుభవించాడు. జీవితం సమయంలోనే 1334 లో "గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ', 1936 లో తన జీవిత చరిత్ర 1946లో "ది డిస్కవరీ ఆఫ్ ఇండియా" రచనలు పూర్తిచేశాడు తొలిసారిగా గాంధీ నాయకత్వ పోరాటంలో, 1929 లో భారత జాతీయ కాంగ్రెస్ నేతగా, లాహోర్ సమావేశాలకు నాయకత్వం వహించాడు. 1936,1937,1940 లలో, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనాడు. యువకునిగా ఉన్న నాటి నుండే జాతీయ కాంగ్రెస్ లో, వామపక్ష భావజాల ప్రభావితుడై, సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జన ఆసక్తుడై, గాంధీ సలహాలతో, ప్రజాకర్షణ గల నేతగా, సంస్కరణవాదిగా స్వాతంత్ర్య సంగ్రామంలో ముఖ్య భూమిక నిర్వహించి గాంధీ అనంతరం, రెండవ అగ్రశ్రేణి నాయకుడిగా గుర్తించబడి నాడు. 1916లో కాశ్మీరీ బ్రాహ్మణ వంశస్థులు రాలైన కమలా కౌల్ తో వివాహితుడైన నాడు. ఫలితంగా కుమార్తె ఇందిరా ప్రియదర్శిని 19 17 నవంబర్ 19న జన్మించింది. కమలా నెహ్రూ 19 46 లో క్షయ వ్యాధితో మృతి చెందగా, కుమార్తె ఇందిర, సోదరి విజయలక్ష్మిలపై, ఎక్కువగా ఆధార పడడం జరిగింది. 1947 నుండి 64 వరకు దేశ ప్రధానిగా ఉన్న నెహ్రూ, సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు లో ప్రధాన పాత్ర పోషించి, 1952 లో దేశ తొలి ప్రధాని గా ఎన్నుకొనబడినాడు. 1947 ఆగస్టు 15న స్వతంత్ర్య భారత పతాకాన్ని ఎగరవేసిన తొలి భారతీయుడిగా, గౌరవం దక్కించుకున్న ఘనత ఆయనది. పార్లమెంటరీ తరహాలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛావాదం, పేద అణగారిన వారి పట్ల అనురాగం, ప్రధానిగా ఆయన రూపొందించిన విధానాలపై ప్రభావం చూపాయి. 1964 మే 27న తన 74వ ఏట పరమపదించాడు. పంచశీల సూత్ర అనువర్తిగా, అలీనోద్యమ స్థాపకులలో ఒకరిగా, యుద్ధానంతర కాల అంతర్జాతీయ ప్రముఖుడిగా, గౌరవసూచకంగా "పండిట్" గా పిలువబడిన నెహ్రూ, సుదీర్ఘ పదవీకాలం అనుభవాన్ని రంగరింప చేసుకున్న కూతురు ఇందిర, మనమడు రాజీవ్, ప్రధాని పదవులు పొందడానికి స్ఫూర్తి పొందా రనాడంలో, రవంతైనా అతిశయోక్తి లేదు.

# ఎల్ఐసీ గిన్నిస్ రికార్డు

ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ఒక్కరోజులోనే 5,88,107 పాలసీల ద్వారా వెయ్యి కోట్ల రూపాయల ప్రీమియాన్ని 4,52,839 ఏజెంట్ల ద్వారా సేకరించి ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్‌బుక్‌లో చోటు సంపాదించింది. దీనికి సంబంధించి ఎల్ఐసీ చైర్మెన్ సిద్ధార్థ మహంతికి ధ్రువీకరణ పత్రాన్ని గిన్నిస్ బుక్ నిర్వాహకులు అందజేశారు. జనవరి 20న దేశవ్యాప్తంగా "మాడ్ మిలియన్ డే" పేరుమీద నూతన వ్యాపారాన్ని సేకరించే లక్ష్యంతో ఏజెంట్లందరినీ పుర మాయించి ఎల్ఐసీ ఈ ఘనత సాధించింది. ఆ కార్యక్రమాన్ని దిగ్విజం చేసిన ఉద్యోగులు, ఏజెంట్లు, మార్కెటింగ్ అధికారులు సర్వదా అభినంద నీయులు. ఎల్ఐసీ రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని రికార్డులను నెలకొల్పే అవకాశముందని దీని ద్వారా ప్రస్ఫుటమవుతున్నది. గతేడాది ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డీఏఐ) ఏజెంట్ల కమిషన్, తదితర మార్పులను ఏకపక్షంగా అమలు చేసింది. దీంతో సంస్థలో కొంత నిస్పృహ పూరిత వాతావరణం నెలకొంది. మరోవైపు చట్టాల్లో పెనుమార్పులు తీసుకొచ్చి విదేశీ పెట్టుబడికి అనుకూలంగా ఇన్సూరెన్స్ రంగాన్ని మార్చే ప్రయత్నాలను కేంద్రం ముమ్మరం చేసింది. ఇన్సూరెన్స్ ప్రీమి యంపై జీఎస్టీని తగ్గించడంపై తాత్సారం చేస్తున్నది. అవసరం లేకున్నా జరిపిన వాటాల ఉపసంహరణ (ఐపీఓ) కూడా ఎల్ఐసీకి నష్టదాయకమే. ప్రతికూల పరిస్థితులన్నింటి మధ్య ఒక్క రోజులోనే మహత్తర రికార్డును సాధించడానికి నెహ్రూ స్థాపించిన ఈ ఆధునిక దేవాల యం పట్ల ప్రజలకున్న విశ్వాసమే కారణం.ఎల్ఐసీలో మెజారిటీ కార్మిక సంఘమైన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) ప్రతి సంవత్సరం జనవరి 19ని ఇన్సూరెన్స్ బిజినెస్ జాతీయ దినోత్సవాన్ని నిర్వ హిస్తూ నూతన వ్యాపార విస్తరణ కోసం కృషిచేస్తున్నది. చైర్మెన్ పిలుపు మేరకు సదరు దినోత్సవాన్ని జనవరి 20న జరపాలని సభ్యులందర్నీ పురమాయించి ఈ మహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది. పాలసీదారులకు గట్టి నమ్మకదారిగా ఉంటూ ప్రతిఫలాత్మక ఫలితాలను ఇవ్వడంలో ముందున్న ఎల్ఐసీలోకి యుకరక్తం రావాల్సిన ఆవశ్యకత ఉంది. రానున్న పదేండ్లలో పెద్ద సంఖ్యలో ఎల్ఐసీలో ఖాళీలు ఏర్పడబోతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి.

**జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు.**



మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల మే26(వుదయం ప్రతినిధి): అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (76) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (56 ) ఫిర్యాదులు

**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ**



రంగారెడ్డి జిల్లా మే26(వుదయం ప్రతినిధి): సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధితఅధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలుతెలపడానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓసంగీతతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారంనిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపైసత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (56 ) ఫిర్యాదులు వచ్చాయని, వాటినివెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 20 , ఇతర శాఖలకు 36 , మొత్తం 56 దరఖస్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసానిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



వెల్దండ మే 26 (వు దయం ప్రతినిధి) రాష్ట్రంలోని పేద ప్రజల కు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసానిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు నియోజకవర్గ పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన రజియా బేగం అనారోగ్యానికి గురైంది చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన 12,500 రూపాయల చెక్కును సోమవారం గోలి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, దేవయ్య, పరశురాములు కృష్ణయ్య తదితరున్నారు

# ఆలయ నిర్మాణానికి 45 వేల రూపాయల విరాళం అందజేత

**కాంగ్రెస్ నాయకులు పొనుగోటి రవీందర్రావు**



వెల్దండ మే 26 (వు దయ0 ప్రతినిధి) మండల పరిధిలోని కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న లక్ష్మి చెన్నకేశవ ఆలయానికి కొట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావ్ ఆలయ నిర్మాణానికి (45000)రు. అక్షరాలా నలభై ఐదు వేల రూపాయలు. దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. సందర్భంగా పొనుగోటి రవీందర్ రావ్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# కానరాని గత వైభవం ఉపాధి కి దూరమవుతున్న కూలీలు.?



జయశంకర్ భూపాలపల్లి మే 26(వుదయం ప్రతినిధి) గ్రామీణ ప్రజలకు వేసవిలో ఉపాధి కల్పించే తునికాకు సేకరణ టెండర్లపై కాంట్రాక్టర్ల ఆసక్తి తగ్గింది ఈ యేడు ఆకు సేకరణ టెండర్లు పలు ప్రాంతాల్లో కాకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో గత వైభవం కనిపించకపోగా కూలీలు ఉపాధికి దూరం అవుతున్నారు పల్లె జనానికి ఆకుల రూపంలో కాసులు కురిపించే తునికాకు సేకరణపై నీలినీడలు కమ్ము కున్నాయి కాంట్రాక్టర్లు ముందుకు రాక పోవడంతో ఈ ఏడు పూర్తిస్థాయిలో తునికాకు సేకరణ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఉపాది కోసం ఎదురు చూస్తున్న కూలీల ఆశలు నీరుగారిపోతున్నాయి.మహాదేవపూర్,పలిమేల రేంజ్ పరిధిలోని అటవీ గ్రామాలలో తోపాటు సురారం, రాపెల్లికోట,ఎనకాపల్లి, క్రిష్టాప్ పేట్,గ్రామాలలో ఈ సంవత్సరం పూర్తిస్థాయి టెండర్లు కాలేదని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామీణ ప్రజలకు తునికాకు సేకరణతో అనాదిగా వస్తున్న ఉపాధి దూరం అవుతోందని తెలిపారు వ్యవసాయ పనులు లేని వేసవి కాలంలో బీడీ ఆకు సేకరణ ఉపాధి ఇస్తుందని ఆకు విక్రయించిన తర్వాత ప్రభుత్వం తరఫున బోనస్ రూపంలో కొంత డబ్బు వచ్చేదని, ఆకు సేకరణతో వేసవిలో వేల మందికి పైగా కూలీలకు ఉపాధి అవకాశం లభించదని పేర్కొన్నారు ఆకు సేకరణ కోసం తెల్లారక ముందే అటవిబాట పట్టి చెట్టు, పుట్ట, గుట్ట తిరిగి ఆకు సేకరించి కట్టలు కట్టి కల్లాలలో విక్రయిస్తే నెల రోజుల పనితో ఆర్నెళ్లకు సరిపడ భత్యం లభించేది అని అన్నారు కల్లాల నిర్వహణలో సైతం కట్టలు తిప్పడం, బస్తాలు నింపడం, తదితర పనులతో ఉపాధి అవకాశాలు కలిగేవని తెలిపారు టెండర్లు కానీ యూనిట్లలో ఆకు సేకరణ లేకపోవడంతో ఈ సారి ఉ పాధి లేక నిరాశతో ఉన్నామని టెండర్లు ఖరారుకాని యూనిట్లలో అటవీశాఖ స్పందించి బీద ప్రజలు ఉపాధి కోల్పోకుండా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా వర్షాలు కురిసే లోపు తునికాకు సేకరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు..?

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వరంగల్ కు వస్తున్న సందర్భంగా 31 న ఛలో వరంగల్



పరకాల, మే 26(వుదయం ప్రతినిధి) : పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలి రావాలని మాదిగఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హనుమకొండ జిల్లా ఇన్చార్జి రుద్రపోగు సురేష్ పిలుపునిచ్చారు.భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న గౌ. పద్మ మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు. ఈ రోజు పరకాలమండల కేంద్రములో పరకాల %వీ్రూా% మండల అధ్యక్షులు సిలువేరు ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రుద్రపోగు సురేష్ మాదిగ హాజరై మాట్లాడారు.అదే రోజు వరంగల్ లో కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , రాష్ట్ర కార్యదర్శి ఏక శంకర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, అనుబంధ సంఘాల నాయకులు బొచ్చు ప్రశాంత్ మాదిగ పెండేలా మహేందర్ మాదిగబొట్ల యాకుబ్ మాదిగ చిలువేరు సదానందం మాదిగ నాగలి రాజు మాదిగ బొచ్చు భారత్ మాదిగ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కోకిల అరవింద్ మాదిగ బొచ్చు నవదీప్ మాదిగ బోట్ల జాన్ మాదిగ మంద రాంచరణ్ మాదిగఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు ,మరియు ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని అనంతరంరుద్రపోగు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునికి పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.

# విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులు



లక్షెట్టిపేట, మే 26 (వుదయం ప్రతినిధి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సొసైటీ పరిధిలోని విద్యార్థులకు పదో తరగతి, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న, పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి రంగాలకు సంబంధించిన నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ కె. రమా కళ్యాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఎస్‌జీబీఎస్ ఉన్నతి ఫౌండేషన్‌తో ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ ఒప్పందం కుదుర్చుకుందన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, విలువ ఆధారిత జీవన నైపుణ్యాలు, హెచ్ఆర్ సంబంధిత స్కిల్స్ వంటి అంశాల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణ జూన్ మూడో వారం నుంచి ప్రారంభమవుతుందన్నారు.ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆపరేషన్ సిందూర్'' సైనిక చర్య చరిత్రలో గర్వకారణమైన అధ్యాయం


**దేశీయ టెక్నాలజీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.**

**భారత యువతకు డా. ర్యాగ రిషి అరుణ్ పిలుపు**



హైద్రాబాద్ మే 26 దేశ భద్రత మరియు గౌరవం విషయంలో భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రపంచానికి గంభీర సందేశాలు పంపించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" సైనిక చరిత్రలో ఒక గర్వకారణమైన అధ్యాయంగా నిలిచిందని, పాకిస్తాన్ మద్దతుతో భారత భూభాగంపై చొరబాటు చేస్తున్న ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం అత్యంత వ్యూహాత్మకంగా దాడి చేసి వాటిని ధ్వంసం [redacted] అధ్యక్షుడు, ...రావేశంలో ...రత్ సేన ...లగకుండా ...ం చేసింది. ...టెక్నాలజీ, ...ది భారత్ సాంకేతికంగా ప్రపంచంలోని ఏ దేశానికీ తీసిపోనిదని మరోసారి నిరూపించింది అని అన్నారు. భారత యువత కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఇన్నోవేషన్ మిషన్ వంటి పథకాల ఉపయోగం తీసుకొని దేశీయ టెక్నాలజీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ప్రతి యువత రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం వంటి రంగాల్లో స్వదేశీ పరిష్కారాలపై దృష్టి సారించాలి. భారత్‌కి కావలసింది ఆయుధాలు మాత్రమే కాదు ు ఆవిష్కరణలు, ఆత్మవిశ్వాసం, ఆదర్శాల కలయిక!దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహిద్దా మన్నారుప్రస్తుతం చాలామంది విదేశీ పర్యటనల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ మన దేశంలోనే చూడదగిన ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈశాన్య భారత రాష్ట్రాలు ు త్రిపురా, మణిపూర్, అసోం, అరుణాచల్ ప్రదేశ్ ు సాంస్కృతికంగా, భౌగోళికంగా, ఆధ్యాత్మికంగా విలక్షణమైనవి. కామాఖ్యా దేవాలయం (అసోం), త్రిపురేశ్వరి దేవాలయం (త్రిపురా), శ్రీగోవిందాజీ ఆలయం (మణిపూర్), తవాంగ్ మఠం (అరుణాచల్ ప్రదేశ్) వంటి ప్రదేశాలు భారత ప్రాచీనతను ప్రతిబింబిస్తాయి. అలాగే కాశీ, అయోధ్య, కేదారనాథ్, ద్వారకా, తిరుపతి, రామేశ్వరం, మాత విష్ణో దేవి వంటి పవిత్ర ప్రదేశాలు భారతీయ సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనాలన్నారు. దేశాభిమానం అనేది నినాదంగా కాదు %-% జీవన విధానంగా ఉండాలి అని డా. ర్యాగ రిషి అరుణ్ అన్నారు. భారతమాత సేవలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలి అని పిలుపు ఇచ్చారు.

# కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో పుట్ట మధు పై పిర్యాదు



జయశంకర్ భూపాలపల్లి మే 26(వుదయం ప్రతినిధి) కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పై పిర్యాదు చేసినట్లు మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు సీనియర్ ఐ ఏ ఎస్ మహిళా అధికారి దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు బందేల సత్తెమ్మ,యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ పాల్గొన్నట్లు తెలిపారు

# ప్రజావాణి కి 36 ఫిర్యాదులు



నారాయణపేట టౌన్ మే 26(వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు.ప్రజావాణి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 36 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, జడ్. పి. సి. ఈ. ఓ. శైలేష్ కుమార్ కు అందజేశారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ. ఓ. జయసుధ, డీ ఆర్ డీ వో మొగులప్ప, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటల సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు మెలుకువలు అవగాహన.


**ఏవో భోగ శ్రీనివాస్.**




ఖానాపురం మే26వుదయం ప్రతినిధి): ఖరీఫ్ పంటల సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు రైతులు పండించే పంటలపై మెలుకువలు అవగాహన కల్పించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు వానాకాలం పంటల సాగుపై రైతులకు మెలకువలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ, ఈనెల 29 న మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలోని, ఈనెల 30న రాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలోని, జూన్ 3న బుధరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు వర్షాకాలం పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఏవో తెలుపు ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామా పంచాయతీ కార్యాలయ%శీ% పరిధిలోని రైతులు తప్పక హాజరుకావాలని ఏవో రైతులను కోరారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనది

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





నల్గొండ మే 26(వుదయం ప్రతినిధి): భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఉ దయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 150 మంది లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. కాగా జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల కై మీ- సేవ ద్వారా 819 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతన సోమవారం 409 మంది ధ్రువపత్రాలు పరిశీలించడం జరిగింది. 2 వ విడత ఆగస్టులో మరో 410 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. లైసెన్స్ సర్వేయర్లకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏ డి సుజాత, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ రమణయ్య, సూపరింటిండెంట్ రాధాకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి



జన్నారం, మే 26(వుదయం విలేకరి) అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అసెంబ్లీ అధ్యక్షులు తౌటు సంజీవ్ అన్నారు. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ గ్రామ సభ ద్వారా అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వఉ న్నత అధికారులు,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ నాయకులు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరిగినట్లయితే అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన దుబ్బాక ఎమ్మెల్యే

దుబ్బాక, మే26వుదయం ప్రతినిధి):సిద్ధిపేట జిల్లా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కోల కనకయ్య తండ్రి సిద్ధాగౌడ్ ఇటీవల మరణించగా, వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు సుజాత, రాంరెడ్డి, అరుణ్ కుమార్, కొమురయ్య, రాజిరెడ్డి, కనకయ్య, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం,

- పాలమూరు అభివృద్ధి మా ప్రాధాన్యత,
- సంపద సృష్టిస్తాం పేదలకు పంచుతాం,
- తెలంగాణ దేశానికే రోల్ మోడల్,
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క,



నాగర్ కర్నూల్ మే 26(వుదయం ప్రతినిధి) సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలో బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలను ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన కార్యక్రమంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం.. ఈ సందర్బంగా మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,%" % ఈ విద్యుత్ ఉప కేంద్రాలకు కోట్లు 43,అంచనా వ్యయంతో 5 విద్యుత్ ఉప కేంద్రలు నిర్మించారు. ఈ సబ్ స్టేషన్ ల ద్వారా అచ్చంపేట నియోజకవర్గం పదరా, బల్మూరు, లింగాల, వంగూరు, ఉప్పునుంతల మండలాల్లోని ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరును న్నాయని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. ప్రజల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ కరెంట్ ఉత్పత్తిపై, ప్రత్యేక దృష్టిసారించినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో అంచనాలకు మించి 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం.. రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది. 2029 - 30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం. తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికి ఆదర్శంగా దేశంలో ఒక మోడల్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నడూ లేని విధంగా ఇల్లు లేని పేద ప్రజల ఇంటి కలను సాకారం చేయాలని ఉద్దేశంతోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని అన్నారు. గిరిజన బిడ్డలకు 12,600 కోట్లతో పథకాన్ని ప్రారంభించడం ఓ గొప్ప సాహసంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అభివర్ణించారు. గిరిజనులు తలెత్తుకొని బతికేలా ఈ పథకం చేయూతని ఇస్తుంది అన్నారు. ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండే అవకాడో వంటి పంటలను గిరిజనులకు అందుబాటులోకి తీసుకు వచ్చాము, ఈ పంట రెండు సంవత్సరాల్లో ఫలితాలు ఇస్తుంది ఆలోపు గిరిజనులకు ఆదాయం వచ్చేలా అంతర పంటలు సాగుకు ఉచితంగా ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు పంపిణీ చేస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. మేం తెచ్చి ప్రతి పథకం దేశానికి రోల్ మోడల్ గా మిగులుతుంది. కులగనను విజయవంతంగా ఎలా పూర్తి చేశారు అని దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను అడుగుతున్నాయి. గత పాలకులు 10 సంవత్సరాలు పాలించిన ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు పెడితే... మేము రాగానే అందులో ఎనిమిది వేల కోట్ల ఉద్యోగుల బకాయిలు క్లియర్ చేశాం. ఇంకా కొన్ని మిగిలిపోతే ప్రజా సంక్షేమ పథకాలు ఉన్నాయి కాబట్టి దశలవారీగా పూర్తి చేస్తామని ఉద్యోగులను ఒప్పించాం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే లక్ష ప్రభుత్వ ఉద్యోగాల కల ను సాకారం చేశాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ బిల్లు గృహ జ్యోతి పథకంతో రాష్ట్రంలో 90 శాతం మంది కరెంటు బిల్లు చెల్లించాల్సిన పని లేకుండా పోయింది, ఈ వేసవిలో రికార్డు స్థాయిలో అంచనాలకు మించి 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం.. రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది. 2029 - 30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం. మరో రెండు దశాబ్దాల పాటు ఈ రాష్ట్ర అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను ప్రజా ప్రభుత్వం చేస్తుంది, ఎంతటి ఆర్థిక భారం అయినా సరే రాష్ట్రంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం. గత పాలకులు నాలుగు ఇల్లు కూడా నిర్మించలేదు అని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపినారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తు తరాలకు మిగులు విద్యుత్తు అందిస్తాం, ఇతర రాష్ట్రాలకు విద్యుత్తును అమ్మే స్థాయికి ఎదుగుతాం అని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.

రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. 2029 - 30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం అన్నారు. ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల ఖర్చు భారం తగ్గించేందుకు రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటల ఉచిత కరెంటు అందజేస్తున్నాం, రైతుల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు 12,500 కోట్లు చెల్లిస్తుంది ఇది రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధత అని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ ప్రాజెక్టు జీవో ఇచ్చిందే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనే డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. మూడు నెలలు ఆరు నెలలు రెండు సంవత్సరాల్లో పూర్తిచేసే ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసినట్టు అచ్చంపేట నియోజకవర్గం లో 45వేల పంపుసెట్ల కు సోలార్ పవర్ ఏర్పాటు చేయడంపై విద్యుత్ శాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ,%" % ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా క్షణం కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని, అకుంఠిత దీక్షతో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల సంక్షేమం కోసం, వారి ఆర్థిక వనరులను మెరుగుపరిచేందుకు అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ఉచిత సోలార్ విద్యుత్ అందించి, ఆర్థికంగా ప్రయోజనం కల్పించేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తుందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే, ప్రజా సంక్షేమాన్ని ఆపకుండా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా పనిచేస్తుందని తెలిపారు.

ఈ సందర్బంగా మంత్రి మల్లు రవి మాట్లాడుతూ,%" % ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్రానికి రెండు కళ్ళల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవహరిస్తున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని కాపాడుకోండి.. ఇందిరా జలవికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాం అని తెలిపారు. సంపద సృష్టిస్తాం ప్రతిపక్ష పేదల కోసం ఖర్చు చేస్తాం అన్నారు, ఈ ఆలోచనలో భాగంగానే ఇప్పటివరకు అనేక సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. పేద ప్రజల ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తూనే పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అందుకు పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మంత్రి జూపల్లి కృష్ణారావు సారధ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, పనులన్నీటికి పెద్ద పూజారిగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వివరించారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సహకారంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందని ఆయన తెలిపారు

ఈ సందర్బంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ,%" % అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ అంతరాయం లేకుండా వ్యవసాయానికి నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహకారంతో 43 కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభం శంకుస్థాపన పనులు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నల్లమల్ల గిరిజన ప్రజల సంక్షేమం కోసం ఇటీవలే ఇందిరా సౌర గిరి వికాసం పథకాన్ని తీసుకురావడం ద్వారా అచ్చంపేట ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. నియోజకవర్గానికి అదనంగా మరో 300 ట్రాన్స్ఫార్మర్లు కావాలని, అచ్చంపేట నియోజకవర్గానికి మరో 1000 ఇందిరమ్మ ఇండ్లను అందించాలని ఉప ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే విన్నవించుకున్నారు. అచ్చంపేట నియోజకవర్గానికి ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో నూతన సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లు అందజేయడం ఇదే తొలిసారి జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, గ్రంథాలయ చైర్మన్ రవీందర్, చైర్మన్, వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ లో స్టేట్ ర్యాంక్ సాధించిన వివేకానంద స్కూల్ విద్యార్థి..



మెట్ పల్లి మే 26 (వుదయం విలేఖరి) వివేకానంద విద్యా నికేతన్ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థి వాసాల శ్రీవత్సవ తండ్రి శేషాషయన 10 వ తరగతిలో 574 సాధించి పాలిసెట్ లో 114 మార్కులు సాధించి స్టేట్ 78 వ ర్యాంక్ సాధించినందున వాసాల శ్రీవత్సవ ను పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు అభినందించారు

## తెలంగాణ రాష్ట్ర ప్రజల క్షేమం కోసమే హొమాలు

రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



జయశంకర్ భూపాలపల్లి మే 26(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రజల క్షేమం కోసమే హొమాలు నిర్వహించినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపద, ఆరోగ్యం, వృద్ధి, పాడిపంటల శుభఫలితాల కోసం 12 రోజుల పాటు వైభవంగా నిర్వహించిన హొమాలు సోమవారం పూర్ణాహుతితో ముగిశాయి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఈ మహా పర్వదినంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు, ఈఓ మహేష్ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ 12 హొమాలు ప్రజల ఆర్థిక, శారీరక శ్రేయస్సు మరియు వ్యవసాయోత్పత్తి అభివృద్ధికి శుభపరిణామాలు కలగాలని ఆకాంక్షతో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి సందర్భంగా శాంతి, ఐశ్వర్యం, సమృద్ధిని కోరుతూ విశేష పూజలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు చేశారు.

## గ్రామదేవతల పండగలతో మాగి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ





నిజాంసాగర్, మే 26 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెలువెరిసింది. గ్రామదేవతలైన పోచమ్మ,నల్ల పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి పండుగ సందర్భంగా అమ్మవార్ల ఆలయాల వద్ద సోమవారం ఘనంగా కుస్తీ పోటీలను నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కుస్తీ పోటీలు ఏర్పాటు చేయగా,కుస్తీ పోటీలను తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చిన్నారుల నుండి మొదలైన కుస్తీ పోటీలలో మల్ల యోధులు ఆసక్తి చూపించారు. కుస్తీ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతితో సత్కరించారు. చిట్ట చివరి కుస్తీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి 2 వేల రూపాయలు నగదు బహుమతితో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, గ్రామ పెద్దలు గుర్రపు శ్రీనివాస్, చికోటి రాఘవులు,మేంగారం శ్రీనివాస్,రాజ్యం గంగారం, చీకోటి జగన్, చిన్న రాములు, మాటూరి శ్రీనివాస్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ కొట్లాడుతుంది

బోథ్, మే26వుదయం ప్రతినిధి):ఎన్నికల మ్యానిఫెస్టోలో సీఎం రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఈనెల 27న హైదరాబాద్ ఇందిరా పార్కులో నిర్వహిస్తున్న ఆటో ఆకలి కేకల మహాసభ పోస్టర్లను సోమవారం నెరడిగొండలో ఆయన ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మోసం చేసి వారి ఓట్లు దండుకుందని ఆరోపించారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ కొట్లాడుతుంది అన్నారు.

## మునీర్ సేవలు గుర్తుపెట్టుకుందాం

నిర్మల్, మే26వుదయం ప్రతినిధి):జర్నలిస్టుల సంక్షేమానికి మంచిర్యాల జిల్లా సీనియర్ జర్నలిస్ట్ మునీర్ చేసిన సేవలను గుర్తుపెట్టుకుందామని జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసయ్య అన్నారు. మునీర్ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సోమవారం జన్నారంలోని ప్రెస్ క్లబ్ లో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మునీర్ చిత్రపటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునీర్ మృతి చాలా బాధాకరమన్నారు.

## జాజాపూర్ లో ప్రజల వద్దకు బడిబాట కార్యక్రమం



నారాయణపేట టౌన్ మే 26(వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం స్కూల్ ఆఫ్ డైరెక్టర్ హైదరాబాద్ వారి ఆదేశానుసారంగా ప్రజల వద్దకు బడిబాట కార్యక్రమం 26 సోమవారం నుండి అంగన్వాడి టీచర్, మహిళా సంఘ సభ్యులతో జాజాపూర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులను అంగన్వాడి సెంటర్ లో పాఠశాలల్లో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించాలని ఆమె కోరారు. అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ప్రతి సంవత్సరము విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ ఉచిత పుస్తకాలు రెండు జతల దుస్తులు రాగి జావా విద్యార్థులకు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేటువంటి విద్యార్థులకు వివిధ ఎంట్రన్స్ లలో ప్రాధాన్యత ఉంటుందన్నారు.విద్యార్థులను అధిక సంఖ్యలో అడ్మిషన్ చేయాలని ఆమె కోరారు. పాఠశాల ఉపాధ్యాయబృందం విజయ,హెచ్ భాను ప్రకాష్, మధుసూదన్ రావు, అంగన్వాడీ టీచర్స్ అనంతమ్మ,సంయుక్త కమల, అంగన్వాడి సహాయకులు చైతన్య, రాధిక,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఊసరవెల్లి రాజకీయాలు మానుకోండి



జయశంకర్ భూపాలపల్లి మే 26(వుదయం ప్రతినిధి) మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు లేకుంటే జెడ్పిటిసి, డైరెక్టర్ లు అయ్యేవారా ఊసరవెల్లి రాజకీయాలు మానుకోండి అని టిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు మహాదేవపూర్ మండలంలోని కొందరు నాయకులు అధికారం ఎక్కడుంటే అక్కడ వాలిపోయి ఊసరవెల్లిలా రంగులు మార్చే నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు గతంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ప్రోత్బలంతో అధికారాన్ని అనుభవించి. ఇప్పుడు గతాన్ని మరచి విమర్శలు చేయడం తగదన్నారు. ఇలాంటివారు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియదని సదరు నాయకులని ఆ పార్టీ వారు కూడా నమ్మవద్దని, పుట్ట మధును విమర్శించి మంత్రి మెప్పు పొంది మళ్లీ పదవుల కోసమే ఇదంతా చేస్తున్నారని తెలిపారు విమర్శలు మాని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేయాలని మంత్రి పై ఒత్తిడి తీసుకువస్తే ప్రజలు హర్షిస్తారని తెలిపారు

## పుష్కరాలు ముగింపు రోజు భారీ సంఖ్యలో భక్తులు





జయశంకర్ భూపాలపల్లి మే 26(వుదయం ప్రతినిధి) దక్షణ కాశీ అయిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో సరస్వతీ పుష్కరాలు చివరి రోజు, సోమవారం శివుడికి అత్యంత పవిత్రమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శనం కోసం వచ్చారు,గత (11) రోజులుగా గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతీ త్రివేణి సంగమంలో పుష్కర స్నానం, స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం త్రాగునీరు సరఫరా, త్రివేణి సంగమం వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు.

వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది, వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, ఏదేని అస్వస్థతకు గురైన భక్తులకు వైద్య సేవలు అందించారు. పంచాయతీ రాజ్ విభాగం మూడు షిఫ్టుల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా మంచినీరు, మరుగుదొడ్లు నిర్వహణ చేశారు. విద్యుత్తు శాఖ ద్వారా నిరంతరం విద్యుత్తు సరఫరా చేశారు. చివరి రోజు కావడంతో ముం త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసి భక్తులు దర్శనం చేసుకుని జిల్లా యంత్రాంగం, దేవాయ శాఖ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల క్రింద సేద తీరారు, భక్తులు సెల్ఫీలు, దిగుతూ శివయ్య సన్నిధిలో భక్తి పారవశ్యంతో ఉప్పొంగి పోయారు. చిన్నారులు అట బొమ్మలు కొనుగోళ్లు, శీతల పానీయాలు, నిమ్మ రసం, లస్సీ, విజయ డైరీ ఉత్పత్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఏర్పాటు చేసిన త్రాగునీరు సేవించి ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందారు,

## అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాల స్వీకరణ

సిద్దిపేట, మే26వుదయం ప్రతినిధి): అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్ మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ. పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం గ్రామ, మండల స్థాయి కమిటీల కోసం అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు.

## సీఎం సహాయనిధి అందజేత

గజ్వేల్, మే26వుదయం ప్రతినిధి): పిల్లుట్ల గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్ కి సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) పథకం ద్వారా 60000/- రూపాయలు పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, బుర్ర మురళి గౌడ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హంసన్ పల్లి రామ్ రెడ్డి, సాలె ప్రభు శంకర్, గులయ్య, రాములు, ముప్పిడి సత్తయ్య, సాలె దశరథ, కొత్తపల్లి నాగరాజు, పిల్లి వెంకటయ్య, హంసన్ పల్లి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధిర పిఎసిఎస్ నందు వరి విత్తనాలు మరియు జీలుగులు పంపిణీ కార్యక్రమం



మధిర మే 26 (వుదయం ప్రతినిధి): మధిర పట్టణంలో సోమవారం నాడు పిఎసిఎస్ నందు రైతులకు వరి విత్తనాలు,జిలుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు చేతుల మీదుగా విత్తనాల పంపిణీ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో విత్తనం ఒక కీలకమైన వనరుఅని ఇతర వనరుల పనితీరు మరియు సామర్థ్యం విత్తనాల నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. అధిక దిగుబడి సాధించడంలో నాణ్యమైన విత్తనం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని పంట ఉత్పత్తి ఉత్పాదకతను పెంచడానికి రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా చాలా ముఖ్యమైన అంశం అని అన్నారు. రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనివలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు , జానీ పాషా, ఫారుక్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెలో బీసీల జెండా ఎగురవేస్తాం



జయశంకర్ భూపాలపల్లి మే 26(వుదయం ప్రతినిధి): ప్రతి పల్లెలో బీసీల జెండా ఎగురవేస్తాం అని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు సోమవారం మహాదేవపూర్ మండలకేంద్రంలో బిసి మేలుకో రథ యాత్రతో ర్యాలీ నిర్వహించారు ముందుగా మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు వద్ద పూలే విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు ఈ యాత్రకు స్థానిక బీసీ నాయకులు స్వాగతం పలుకారు ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా ఇవ్వాలన్నారు బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆరోపించారు ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. పల్లె పల్లెలో బీసీల జెండా ఎగురవేసి బీసీల రాజ్యాన్ని సాధిస్తామని అన్నారు, ఓట్లు మావి సీట్లు మీవా ఇకపై చెల్లదని మంథని గడ్డపై బీసీల జెండా ఎగురవేఇస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,పోత వెంకటస్వామి, సముద్రాల తిరుపతి, అనుకారి ప్రకాష్, కారంగుల బాబురావు, గట్టయ్య, కృష్ణమూర్తి, తడకల రమేష్, సంబరతి పోషయ్య తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వేంసూరులో వర్షాకాలం ముందస్తు చర్యలు



సత్తుపల్లి మే 26 (వుదయం ప్రతినిధి): కలెక్టర్ ముజమిల్ ఖాన్ ఆదేశాల మేరకు వర్షాకాలం ముందస్తు చర్యలు లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ ఏడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలకు పునరావాసం కేంద్రాలకు తరలించాలని, విద్యుత్ తీగలు మరమ్మతులు , రోడ్ల మరమ్మతులు చేయాలని వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ పనులు చేయాలని, తదితర ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు, కార్యక్రమంలో తాసిల్దార్ మాణిక్ రావు , ఎంపీడీవో రాజారాం ఎంఈఓ వెంకటేశ్వరరావు మండల వైద్యాధికారి ఇందుమతి పిఆర్ జెఈ సాయి కృష్ణ ఏపిఎం అలివేలు మంగమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్లు భవాని కమల వసంత రాణి ట్రాన్స్కో ఏఈలు అంకారావు అనిల్ కుమార్ గ్రామపంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనది

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ మే 26(వుదయం ప్రతినిధి): భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 150 మంది లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. కాగా జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల కై మీ-సేవ ద్వారా 819 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతన సోమవారం 409 మంది ధ్రువపత్రాలు పరిశీలించడం జరిగింది. 2 వ విడత ఆగస్టులో మరో 410 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.లైసెన్స్ సర్వేయర్లకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏ డి సుజాత, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ రమణయ్య, సూపరింటిండెంట్ రాధాకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

# విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయండి



నారాయణపేట టౌన్ మే 26(వుదయం ప్రతినిధి): భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ సందర్భంగా స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పాలమూరు జిల్లాలో మొదటిసారిగా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలు, రాష్ట్ర యూనివర్సిటీల నుంచి 300 మంది విద్యార్థి ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన అతిథులు హాజరవుతారని తెలిపారు. ఈ విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగ తలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో జిల్లా ఉపాధ్య క్షుడు మహేష్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

# వాసవి క్లబ్,శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం



మే 26 దమ్మపేట, (ఉదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో గల వాసవి భవన్ నందు శరత్ మాక్స్ విజన్ ఖమ్మం, దమ్మపేట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం మరియు వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట వారి సంయుక్త%శీ%గా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు కొనసాగింది ఈ వైద్య శిబిరం నందు 82 మందికీ కంటి పరీక్షలు నిర్వహించగా 14 మందికి శుక్లాలు దూర్మంస%శీ% -3 మొత్తం 17 మందికి ఆపరేషన్లు అవసరమవుతాయని వైద్య పరీక్షల నిర్వాహకులు విక్రమ్ సింగ్,ప్రశాంత్, శ్రీకాంత్ తెలిపారు దానిలో ఏడు ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని వారంలో ఆపరేషన్ చేయించుకునే వారికి ఉచిత రవాణా కల్పిస్తామని హాస్పిటల్ వర్గాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావెల్లి అజయ్ కుమార్, సూర్యనారాయణ, సాంబయ్య, అంజయ్య, వాసవి క్లబ్ సభ్యులు మండవల్లి సురేష్, ప్రదీప్, వినోద్ సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నేతల ఆర్థిక సాయం



వెల్దండ మే 26 (వు దయం ప్రతినిధి): మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీకి చెందిన అనారోగ్యంతో మృతి చెందిన జంగమ్మ మరియు మంగళగిరి బాలరాజు భార్య కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ పార్టీ తరఫున మండల సీనియర్ నాయకులు కానుగుల జోగయ్య వారి కుటుంబానికి.5000 రూపాయలు ఆర్థిక సాయం గ్రామానికి చెందిన వ్యక్తి. పూసలి తన్నీరు లక్ష్మయ్య కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం మంగళగిరి బాలరాజా భార్య అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి .మాజీ ఉపసర్పంచ్ నిరంజన్. చంద్రమోహన్ రెడ్డి .మండల BRS పార్టీ యువ నాయకులు జంగిలిఆనంద్.వెంకటయ్య . జగన్. రాజు. రమేష్ .ఆంజనేయులు .రాము తదితరులు పాల్గొన్నారు.


# జర్నలిస్టు ఎండీ మునీర్ మృతిపట్ల దిగ్భ్రాంతి



జన్నారం, మే 26(వుదయం విలేకరి) ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ మృతి పట్ల మండల ప్రెస్ క్లబ్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సోమవారం రోజున జన్నారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మునీర్ చిత్రపటానికి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నాయకులు మునీర్ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మౌనం పాటించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ సుమారు నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా, ప్రజా ఉద్యమకారుడిగా, సింగరేణి కార్మికులకు నాయకునిగా, తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ నాయకుడిగా మునీర్ పనిచేశారన్నారు.ఆయన మరణం జర్నలిస్టు కమ్యూనిటీకి తీరని లోటని పేర్కొన్నారు మునీర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కవిత లేఖ తో కాంగ్రెస్ కి వచ్చే నష్టంఏం లేదు...

- తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ బలంగానే ఉంటది
- కవిత ఎపిసోడ్...బీజేపీ కి బలం పెంచేలా ఉన్నాయి...
- సిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్ మే 26(వుదయం ప్రతినిధి): కవిత లేఖ తో కాంగ్రెస్ కి వచ్చే నష్టంఏం లేదని, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ బలంగానే ఉంటదని పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. హైదరాబాద్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత కేసిఆర్ కి పదేళ్లు అవకాశం ఇచ్చారు .. తర్వాత కాంగ్రెస్ కి ఇచ్చారు కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఇబ్బంది లేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు మూడేళు ఉంది అన్ని రాజకీయ పార్టీల్లో అంతర్గత విషయాలు ఉంటాయి వారం నుండి కవిత రాసిన లేఖల గురించి చర్చ జరుగుతుంది కేసీఆర్ కుటుంబం లో లేఖల కలకలం నడుస్తుంది . ఏదో జరుగుతుంది అనే చర్చ నడిసింది. కవిత ఎపిసోడ్ పై రకరకాల వార్తలు వస్తున్నాయి కవిత కొత్త పార్టీ అనే చర్చ నడుస్తుందిబలంగా లేని పార్టీ బీజేపీ పార్టీ అన్ని అన్నారు.. కేసీఆర్ కి రాష్ట్ర విభజన అంశం తో ఓటేశారు . కాంగ్రెస్ కి పాలన చూసి ఓటేస్తారు ప్రజలు ఇందిరా గాంధీ మొదలు కొని...సోనియా..రాహుల్ గాంధీ వరకు మంచి పరిపాలన అందిస్తారు అని అవకాశం ఇస్తున్నారన్నారు.. మతం పేరుతో .. బీజేపీ రాజకీయం చేస్తుంది రాష్ట్ర రాజకీయాల్లో ముందు కాంగ్రెస్.. రెండో స్థానంలో బిఆర్ఎస్ మూడో స్థానం లో బీజేపీ ఉంది కేసీఆర్ కుటుంబ పంచాయతీ..రాజకీయంగా వాళ్లకు నష్టందాని నుండి ఎలా బయట పడాలి అనేది వాళ్ళు చూస్తున్నారుకుటుంబ తగాదా తో బిఆర్ఎస్ క్యాడర్ డిసప్పాయింట్ అవుతారు... ఆ క్యాడర్ బీజేపీ వైపు వెళ్లే అవకాశం ఉంటుందికవిత లేఖ తో బిఆర్ఎస్ క్యాడర్..లీడర్స్ బీజేపీ వైపు వెళ్లే ప్రమాదం ఉందిఎవరికి వాళ్ళు నేను ఏదో అనే ఫీలింగ్ మంచిది కాదుఎవరు ఒప్పుకున్నా..ఒప్పుకోకపోయినా కేసీఆర్.. కేసీఆరేఆయనతోనే ఆ పార్టీకి ఉనికి.. కేటీఆర్...హరీష్..కవిత ల వల్ల ఏం కాదుకవిత స్వతహాగా లీడర్ కాదు.కేసీఆర్ నీ దేవుడు అంటూనే...కవిత ఏ చెట్టు నీడలో బతుకుతున్నారు... ఆ చెట్టు నరికేస్తున్నదికూర్చున్న చెట్టు కొమ్మని నరికినట్టు ఉంది కవితకవిత ఎపిసోడ్...బీజేపీ కి బలం పెంచేలా ఉన్నాయి...అంత రాజకీయ ఆలోచన లేదా..?కేసీఆర్ నీ దేవుడు అంటూనే...రాజకీయ జీవిత సమాధి చేస్తున్నావు కవిత కవిత డిప్రెషన్ లో ఉండి...తొందర పడి లేఖ విడుదల చేశారు బీజేపీ నీ పెంచి పోషించే పరిస్థితి లో ఉన్నారు కాంగ్రెస్ నేతలు అలెర్ట్ అవ్వాల్సిన సమయం వచ్చింది లేఖలు లీకులు మీడియా లో లైవ్ లో కనిపిస్తాయి కానీ.. బిఆర్ఎస్ రాజకీయ ఆత్మహత్య చేసుకుని.. బీజేపీ నీ పెంచే పని జరుగుతుందికేసీఆర్ లేకుంటే బిఆర్ఎస్ లేదు.. కేసీఆర్ నీ దేవుడు అంటూనే కొంప ముంచుతుంది రాష్ట్రంలో ఉనికి లేని బీజేపీ నీ...మీ ఇంట్లో పంచాయతీ మూలంగా బిజెపి కి బలం ఇచ్చే ప్రయత్నం భవిష్యత్ నీ దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అలెర్ట్ అవ్వాలికవిత తండ్రి మీద దండయాత్ర చేస్తూ... కేసీఆర్ కొంప ముంచి బీజేపీ కి బలం ఇస్తుందన్నరు.

# కొత్త పెన్షన్లు ఇవ్వటంలేదని కేంద్రం బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన వితంతువులు

- రెండేండ్లుగా కొత్త పెన్షన్లు రాకపోవడంపై విస్మయం వ్యక్తం



చంద్రుగొండ, మే26: ( వుదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రపరిశీలన చేసేందుకు వచ్చిన కేంద్ర రూరల్ డవలపెంటు అధికారుల బృందానికి పెన్షన్లు రెండేండ్లుగా రావట్లేదని వితంతువులు తమ ఆవేదన(మొర పెట్టుకున్నారు) వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం, తిప్పనపల్లి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో ఏవిధంగా అమవుతున్నాయో పరిశీలించేందుకు సోమవారం కేంద్ర రూరల్డవలప్మెంటు డిపార్టెమెంటు అధికారుల బృందం బాధ్యులు అండర్ సెక్రటరీ(రూరల్ డవలప్మెంటు) రాకేష్ కుమార్, సెక్షన్ అధికారి అర్జిత్కుమార్లు పర్యటించారు. ఉపాధిహామి పథకంలో పనుల నిర్వహణ, వేతనాల పంపిణీపై కూలీలతో ప్రత్యేకంగా సమావేశం అయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిప్పనపల్లి పంచాయతీ కార్యాలయంలో కేంద్ర బృదానికి రెండేండ్లుగా కొత్త పెన్షన్లు రావట్లేదని వితంతువులు, ఒంటిరి మహిళలు, వృద్ధులు తెలపటంతో, కేంద్రం బృందం ఒక్కసారిగా అవాక్కైనారు. జిల్లా అధికారులు డిఆర్డిఓ విద్యచందనను వివరణ కోరగా, కొత్తగా ప్రభుత్వం నుండి పెన్షన్ల అనుమతి రావడం లేదన్నారు. పెన్షన్ల సైట్ పనిచేయటంలేదన్నారు. దీంతో కేంద్రం బృందం సమస్యను కేంద్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పెన్షనాదారులకు హామీ ఇచ్చారు. అక్కడ నుండి నర్సరీలను పరిశీలించారు. ఎస్ హెచ్ జి లోను, పథకాల అమలును పరిశీలించారు. రావికంపాడు గ్రామంలో సైతం కేంద్ర బృందం పర్యటించింది. ఉపాధిహామి పథకంలో పనిముట్లు ఇవ్వటం లేదని కూలీలు తెలిపారు. ఉపాధిహామి పథకం పనులు జరిగే చోట నీడ, నీరు వంటి ఏర్పాట్లు సక్రమంగా చేయటంలేదన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యచందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, అడిషినల్ పిడి రవి, పిఆర్ డిఈ సైదులెడ్డి, ఎంపిడివో అశోక్, ఎంపీఓ ఖాన్, ఏపిఎం సంతోష్, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

- ప్రజావాణి ఫిర్యాదులు :59
- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల మే 26 (వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు వినతులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు తహసీల్దర్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల పండగలతో మాగి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ



నిజాంసాగర్, మే 26 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెలువెరిసింది. గ్రామదేవతలైన పోచమ్మ,నల్ల పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి పండుగ సందర్భంగా అమ్మవార్ల ఆలయాల వద్ద సోమవారం ఘనంగా కుస్తీ పోటీలను నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కుస్తీ పోటీలు ఏర్పాటు చేయగా,కుస్తీ పోటీలను తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చిన్నారుల నుండి మొదలైన కుస్తీ పోటీలలో మల్ల యోధులు ఆసక్తి చూపించారు. కుస్తీ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతితో సత్కరించారు. చిట్ట చివరి కుస్తీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి 2 వేల రూపాయలు నగదు బహుమతితో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, గ్రామ పెద్దలు గుర్రపు శ్రీనివాస్, చికోటి రాఘవులు,మేంగారం శ్రీనివాస్,రాజ్యం గంగారం, చీకోటి జగన్, చిన్న రాములు, మాటూరి శ్రీనివాస్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇప్పటి వరకు రాజన్న సేవలో తరించిన భక్తుల సంఖ్య ఇదే

వేములవాడ, మే26(వుదయం ప్రతినిధి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం 34వేల 690మంది భక్తులు 11: 44 నిమిషాల వరకు దర్శించుకున్నారని ఈవో వినోద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో రద్దీగా దర్శనమిస్తున్నాయి. ఈవో వినోద్ ఆదేశాల మేరకు ఆలయ అధికారులు సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా పర్యవేక్షిస్తున్నారు.

## వేములవాడ రాజన్న గుడిలో సోమవారం ఇది పరిస్థితి

సిరిసిల్ల,మే26(వుదయం ప్రతినిధి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. అందరిని చల్లగా చూడు రాజన్న స్వామి అంటూ భక్తజనం స్వామివారిని వేడుకున్నారు. కోడె మొక్కులతో పాటు తలనీలాలు సమర్పించి సేవలో తరించారు.

## తానాకాన్ 11వ రాష్ట్ర సదస్సు

కరీంనగర్, మే26(వుదయం ప్రతినిధి): సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందులో భాగంగానే విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ప్రతిమ మల్టీప్లెక్స్ లో నిర్వహించిన 11వ వార్షిక సదస్సు ముగింపు కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.

## బదిలీపై వెళుతున్న బాలాజీ కానిస్టేబుల్ కి సన్మానం

ఖమ్మం, మే26(వుదయం ప్రతినిధి): తల్లాడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేసిన బాలాజీ కానిస్టేబుల్ ఎస్సై, సీఐ, ఏసీబీ చేతుల మీదగా రివార్డులు తీసుకోవడం జరిగింది. తల్లాడ పోలీస్ స్టేషన్ నుండి ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తున్న బాలాజీని తల్లాడ కాంగ్రెస్ నాయకులు వెర్రి నరసింహారావు సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లి వంశి, వీరబాబు పాల్గొన్నారు.

## చేతి వృత్తిదారుల సంక్షేమానికి కృషి

పాలేరు, మే26(వుదయం ప్రతినిధి): చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం రాయగూడెంలో పీఎం విశ్వకర్మ పథకం కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కేంద్ర సంక్షేమ పథకాలతో ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. కేంద్ర పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

# నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు,

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ మే 26(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ అనుమతి లేని బి టి-3 నకిలీ పత్తి విత్తనాల నియంత్రణకు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ టీంలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.




జిల్లా సమీకృత సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన నకిలీ పత్తి విత్తనాల నియం త్రణపై అధికారులు, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీమ్‌ల సమన్వయ సమావేశంలోజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... జూన్ నెల కంటే ముందుగానే వర్షాలు పడుతున్నందున వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయన్నారు. జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా 2 లక్షల 86 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని, వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు చెప్పారు. నాగర్ కర్నూలు జిల్లాకు 2,865 క్వింటాళ్ల పత్తి విత్తనాలు అవసరం కాగా ఇప్పటికే 573 క్వింటాళ్ల పత్తి విత్తనాలను సరాఫరా చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతిలేని బిటి-3 నకిలీ పత్తి విత్తనాల వంటివి అమ్మడం, విత్తడం, ఎమ్మార్పీ కంటే అదిక ధరలకు అమ్మడం చట్టరీత్యా నేరం అన్నారు. అటు వంటి వారిపై 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, పీడీ యాక్ట్ నమోదుతో పాటు క్రిమినల్ కేసులు నమాదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిటి-3 నకిలీ పత్తి విత్తనాలు విత్తడం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వల్ల వచ్చే పత్తితో తయారు చేసిన దుస్తువులు దరిస్తే చర్మ క్యాన్సర్ వస్తుందని తెలిపారు. మంగళవారం 24 టాస్క్ పోర్స్ టీంలు జిల్లాలోని 733 డీలర్ ఓట్‌లెట్‌లను తనఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కాలం చెల్లిన విత్తనాలు అమ్మినా, నిల్వ ఉంచినా, అనుమతి లేని నకిలీ విత్తనాలు అమ్మినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అనుమతి గల బిటి-2 పత్తి విత్తనాలను మాత్రమే లైసెన్సుడు ఓట్ లెట్ డీలర్ల నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. చెక్‌పోస్టులలో కూడా గట్టి నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హర్షిత్ హారిక. మొట్టమొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అవ్వ తాతలు మురళీమోహన్ సురేఖ



(గద్వాల మే 26 (వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండల కేంద్రానికి చెందిన కుర్వ అభిషేక్ సహస్రదంపతుల మొట్టమొదటి ముద్దుల గారాల కూతురు కొడుకు కవల పిల్లలు పుట్టినరోజు సందర్భంగా హర్షిత్ హారిక. మొట్టమొదటి సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులను ప్రసాదించాలని ఆభగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయ పూర్వక మొట్టమొదటి సంవత్సరంలో అడుగు పెట్టిన హర్షిత్ హారిక కు శుభాకాంక్షలు తెలియచేసిన అవ్వ తాతలుమురళీమోహన్ సురేఖ బాబాయ్ ప్రభాస్ఉరుకుందు పద్మమ్మ మామ గణేష్ హర్షిత్ హారికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

## జిలుగులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి . ఏ డి ఏ విజయ్ చంద్ర



మధిర మే 26 (వుదయం ప్రతినిధి) ఖమ్మంపాడు లో రైతులకు ఏ డి ఏ విజయ్ చంద్ర చేతుల మీదుగా ఖమ్మంపాడు సొసైటీలో రైతులకు జిలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనివలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. గ్రామంలో గతంలో జిలుగుల పంపిణీ పక్కదారి పట్టిందని ఆరోపణలు ఉన్నాయని, కావున జీలుగులు పంపిణీ రైతులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఏడిఎ విజయ చంద్ర ఖమ్మంపాడు ఏఈఓ ను ఆదేశించారు. అంతేకాక జిలుగుల పంపిణీ విషయాల్లో ఫీల్డ్ సర్వే చేయాలన్నారు. సుబాబులు రైతులకు జీలుగులు పంపిణీ చేయరాదన్నారు. జీలుగులు పంపిణి ని సక్రమంగా అందేలా సహకరించాలని రైతులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాడు ఇవ్వ సిహెచ్ సుష్మ, ఖమ్మంపాడు పిఏసిఎస్ సీఈవో శ్రీనివాసరెడ్డి, సిహెచ్ లక్ష్మి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## గౌతమ బుద్ధ సేవా సమితి ఆధ్వర్యంలో అంతిమ యాత్రకు ఆర్థిక సహాయం



దమ్మపేట, మే26(వుదయం ప్రతినిధి): భద్రాద్రి జిల్లా దమ్మపేట అర్బన్ కాలానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కంచర్ల ప్రసాద్ చనిపోగా అతని అంత్యక్రియలకు కావలసిన పుల్లలు,అంతిమ యాత్ర వాహనం మరియు దహనానికి కావాల్సిన సమగ్రి మొత్తం అందచేసి,దగ్గరుండి దహన సంస్కారాలు గౌతమ బుద్ధ సేవా సమితి వారు అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది . ఈ కార్యక్రమములో గౌతమ్ బుద్ధ సేవా సమితి టీమ్,రొయ్యల కుమార్,పాలడుగుల అబ్బులు షేక్ అజీమ్, జాను, గణేష్, ఇస్మాయిల్, పండూరి ప్రసాద్, పొత్తూరి సురేష్, పానుగంటి వెంకన్న, రామకృష్ణ,వెంకటేశ్వరావు పొద్దిలి వెంకన్న,వీరంకి రాంపండు, తదితరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఆదుకోండి ఓ తల్లి కన్నీటి ఆవేదన

### 28 ఏళ్లగా దివ్యాంగ కుమారున్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తల్లి

మధిర మే 26 (వుదయం ప్రతినిధి): నా కుమారుడిని ఆదుకోండి అంటూ ఓ తల్లి కన్నీటి పర్యంతమవుతున్న విషాద ఘటన ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో చోటు చేసుకుంది. పుట్టుకతోనే కాళ్లు,చేతులు చచ్చుబడి వికలాంగుడిగా పుట్టిన కొడుకును ఓ తల్లి దాదాపు 28 ఏళ్లుగా కంటికి రెప్పలా కాపాడుకుంటోంది. ఒక పక్క కొడుకుని చూసుకుంటూనే కూలి పనులు వెళుతూ జీవనం సాగిస్తుంది. ఇటీవల కాలంలో ప్రభుత్వ పథకాలు కూడా అందకపోవడంతో జీవనం భారంగా మారింది. దీంతో శారద అనే ఆ మహిళ వికలాంగుడైన కొడుకుతో ప్రభుత్వ సాయం కోరుతూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి అధికారులకు వివరించిన తమ సమస్యలు విన్నా అధికారులు



ప్రభుత్వ సహాయం అందించేటందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో కన్నీటి పర్యంతమైంది. మధిర పట్టణం ఎంప్లాయిస్ కాలనీకి చెందిన ముత్తారపు చిరంజీవి శారద దంపతులకు దివ్యాంగ కుమారుడు శ్రీనివాస్(28) కుమార్తె శివాని ఉన్నారు. శారదా భర్త ముత్తారపు చిరంజీవి అద్దెకు ఆటోను తీసుకొని నడుపుతున్నాడు అయితే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడంతో ఆటోకి కిరాయిలు లేక కుటుంబ భారం మరింత కష్టంగా మారింది. ఓవైపు తన కుమార్తె పీజీ చదువుతుందని తనకు ఫీజులు కట్టే స్థితిలో కూడా లేమని శారద విలపించింది. వికలాంగుడైన కొడుకుకు వచ్చే పెన్షన్ 4 వేలు డైపర్లకు కూడా సరిపోవట్లేదని వాపోయింది. అంతేగాక 30 ఏళ్లగా వారు ఉండటానికి కనీసం సొంత ఇల్లు కూడా లేదని అద్దె ఇంట్లోనే ఉంటున్నామని అద్దె కట్టడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. నా కుమారుడిని బాగు చేసుకోవడం కోసం హైదరాబాద్,విజయవాడలో అనేక హాస్పిటల్లో తిరిగిన ఫలితం దక్కలేదంది. ఎన్నికల ముందు నాయకులు హామీలు ఇచ్చి నా దివ్యంగా కుమారుడు శ్రీనివాసు ఓటును వినియోగించుకుంటున్నారు కానీ మాకు ఎవరూ న్యాయం చేయట్లేదు చెప్పుకొచ్చింది. స్థానిక ప్రజా ప్రతినిధి మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వం తరపున కనీసం మాకు ఉండటానికి గుడైనా కల్పించాలని,అలాగే కేర్ టేకర్ వేతనం ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంటుంది.

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు**

**ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష**

**ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సి ఎస్**

హనుమకొండ, మే 26(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. సోమవారం రోజున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు



మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా... జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకుముందు హైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ,జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.

# సీతారామ ప్రాజెక్ట్ భూసేకరణను వ్యతిరేకించిన గిరిజన రైతులు

దమ్మపేట, మే26(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారంలో సోమవారం పిసా గ్రామసభ నిర్వహించి సీతారామ ప్రాజెక్ట్ భూ సేకరణ కోసం అధికారులు హాజరైనారు. అధికారుల వచ్చి ప్రభుత్వం మీ నుండి 43 ఎకరాలు సాగు నీటి పంట కాలువల కోసం సేకరించాలని . తెలియజేయడం జరిగింది గిరిజన నాయకులు మరియు భూ నిర్వాసితులు కారం శ్రీరాములు, కట్ట ఏర్రప్ప, కుర్సం చిన్న రాజు, కాణీతి .వెంకటేశ్వరావు. ఊకే వెంకటేష్. కల్లూరి రాజేష్.



మడకం బోడప్ప, మాడివి బాలరాజు , కూరం రాజులు మీడియం రాములు, జడ్డి లక్ష్మి, వగ్గెల దుర్గారావు కారం నాగేష్, కొండ్రు బసవయ్య అనువారు గిరిజనుల పక్షాన గతంలో 2019 సంవత్సరంలో సీతారామ ప్రాజెక్ట్ పేరుతో జగ్గారం రెవిన్యూలో 103:07 విస్తీర్ణం భూమిని సేకరించి మా పట్టాదారు పాస్ పుస్తకాలు నుండి సీతారాం ప్రాజెక్ట్ పేరుతో నీటి తీరవాయి అని తీసుకొని రికార్డులు తొలగించినారు. నేటి వరకు కూడా ఎకరానికి 8 లక్షలు ఇస్తానన్న అధికారులు మా భూములను తీసుకొని మాకిచ్చే సొమ్ముని కూడా నేటి వరకు మరిచి పోయారని ఆ అధికారులను ప్రశ్నించినారు. ఇదే కాకుండా ఇదే సీతారాం ప్రాజెక్ట్ జూలూరుపాడు రెవెన్యూలో 24 లక్షలు రూపాయలు ఒక ఎకరానికి అన్నింటితో కలిపి ఇచ్చిన సమాచారం మా వద్ద ఉంది ఆ విధంగానే మాకు గిరిజన రైతులకి ఇచ్చిన తర్వాతే పంట కాలువల గురించి మాట్లాడదామనిఅంతవరకు మాట్లాడే పనేలేదని తేల్చి చెప్పిన నిర్వాసితులు. ప్రభుత్వానికి నుండి మా అందరికి నచ్చే నష్టపరిహారం ఇస్తే మాకు ఎటువంటి ఇబ్బంది లేదని వ్యక్తపరిచారు. మరొక్క అంశం జగ్గారం రెవిన్యూ లో మొత్తం చెరువులో మీ లెక్కన 16 కొన్ని నీళ్లు నిలవని చెరువులు కూడా నమోదు చేసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసిన గిరిజనులు ఆ అధికారులకు మా ప్రాంతంలో మా జగ్గారం మొత్తం పామాయిల్ తో వ్యవసాయం సాగుతుంది ఇలాంటి పామాయిల్ తోటలని తొలగించి “వరి” సాగు వ్యవసాయం చెయ్యాలా అని సీతారాం ప్రాజెక్టు నీళ్లతో అని కూడా ప్రశ్నించారు? ఆర్థిక పరిస్థితి బాగుండే వ్యవసాయం చేయాలా.. లాభాలు లేని వరి సాగు చేయాలా మీరే చెప్పండి అని ఎదురు ప్రశ్నించారు..? మేము సీతారాం ప్రాజెక్టుకి వ్యతిరేకం కానే కాదు..!! మా రైతులో వరి సాగు చేసే రైతులకు నీళ్లు కావాలి. మా చెరువులు నింపుకొని భూగర్భ జలాలు పెంచుకోవడానికి కోసం సీతారాం ప్రాజెక్ట్ భవిష్యత్ తరాలకి అవసరమే అని కూడా ఈ సందర్భంగా రైతులు గుర్తు చేసుకున్నారు. ఈ విషయాలు అని పై అధికారులకు ప్రభుత్వానికి తెలియజేసి మా సమస్య పరిష్కరించండి.. గ్రామ సభ వచ్చిన అధికారులను కోరినారు. ఈ గ్రామసభలో.. సీతారాం ప్రాజెక్టు ఎస్డిసి సబ్ కలెక్టర్ కార్తిక్ . ఇరిగేషన్ డిఈ.ఏ ఈ. జెఈలు.. రెవిన్యూ అధికారి:- వీరస్వామి . జగ్గారం సెక్రెటరీ వెంకటేశ్వరావు .

తదితరులు భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు

మెదక్, మే26(వుదయం ప్రతినిధి): బడిబాటలో భాగంగా సోమవారం చేగుంట హై స్కూల్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఉన్నాయని, ఉచిత భోజనము, పుస్తకాలు, నోటు బుక్కులు ఇస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో రఘుపతి, విజయలత, సిద్ధి రాములు, యాదగిరి, చల్లా లక్ష్మణ్, రాధ, సరస్వతి, రమ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు కల్పించిన శాస్త్రవేత్త శోభారాణి

నర్సాపూర్,మే26(వుదయం ప్రతినిధి): చిన్నశంకరంపేట మండలంలోని చెన్నాయపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. అగ్రికల్చర్ రీసర్చ్ స్టేషన్ నతాన్నయపల్లి శాస్త్రవేత్త శోభారాణి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పొలంలో పచ్చిరొట్ట, జీలుగు లాంటివి వాడినట్లయితే భూసారం పెరుగుతుందని, ఎరువులు మాత్రమే వాడాలని తెలియజేయడం జరిగింది. అనవసరమైనటువంటి రసాయనాలు పిచికారి చేయడం వల్ల బూసారం తగ్గుతుందని తెలిపారు.

## ప్రజల మంచిని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ముథోల్,మే26(వుదయం ప్రతినిధి): ప్రజల మంచిని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. సోమవారం కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వ మంజూరు చేసిన సీఎం సహాయనిది చెక్కులను ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలతో ఉజ్వల భవిష్యత్తు

ఆదిలాబాద్,మే26(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఖానాపూర్ మండలంలోని బీర్నంది జడ్పీ పాఠశాల హెచ్ఎం లక్ష్మీ వరప్రసాద్ అన్నారు. సోమవారం ఆ గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మౌలిక సౌకర్యాలు విద్యాబోధన గురించి తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగన్న, ఎం. ప్రకాష్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అరుదుగా దొరికే ఓ పాజిటివ్ రక్తం...

**- ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసిన సేవ భారత్ సభ్యులు...**



కోరుట్ల మే 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శ్రీ సాయి న్యూ లైఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోరుట్ల మండలం అయిలపూర్ గ్రామానికి చెందిన బువ్వ గంగారం కు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ నెగటివ్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు రక్త దాత (డోనార్) కోసం వెతుకుతూ సేవ భారత్ వ్యవస్థాపకులు అనిల్ రెడ్డి ఉదయ్ కుమార్ లను సంప్రదించగా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన సేవ భారత్ సభ్యులు కోడిపెల్లి అనిల్ రెడ్డి కి సమాచారం తెలుపగా అనిల్ రెడ్డి వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది కథలపూర్ మండలంలోని సేవా భారత్ అను స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో ఎవరికి రక్తం అవసరం అయిన ఒకరికి ఒకరు సమాచారం అందిస్తూ రక్తదానం చేస్తున్నారు అత్యవసర సమయంలో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసిన కోడిపెల్లి అనిల్ రెడ్డి ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సేవా భారత్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు అనిల్ రెడ్డి సభ్యులు రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ పేషెంట్ బంధువులు స్నేహితులు అభినందించారు.

# అమాయకులే టార్గెట్ గా ప్రైవేట్ ఫైనాన్స్ ల వేధింపులు...?

**- ప్రజా వాణిలో భాదితుల ఫిర్యాదు...**



జగిత్యాల మే 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు రోజురోజుకు మితిమీరి లోన్లు తీసుకొన్నవాళ్ళను విడిచి అమాయకులను వేదిస్తున్న సంఘటన జగిత్యాలలో చోటు చేసుకొంది వివరాల్లోకి వెళితే జగిత్యాల రూరల్ మండలం తాటి పెల్లి గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులకు బజాజ్ ఫైనాన్స్ క్రెడ్బి కంపెనీలు లోన్ కట్టాలని వేధింపులకు దిగినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు లోన్లతో తమకు ఎలాంటి సంబంధం లేదని లేని వ్యక్తులకు ఫోన్ చేసి వేధిస్తున్నారని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ముక్కు ముఖం తెలియనీ వారికి లక్షల రూపాయలు లోన్లు ఇచ్చి ఆ లోన్లను కట్టాలని ప్రతిరోజు మాకు ఫోన్ చేసి వేధిస్తున్నారని మధ్య తరగతి కుటుంబానికి చెందిన మేము బ్రతకడానికి కష్టంగా ఉందని రోజు వారి పనులు చేసుకుని బ్రతికే నిరుపేదలమైన మమ్ములను కొందరు ఫైనాన్స్ ల పేరుతో మోసం చేస్తూ ఉన్నారని తమకు లోన్ తీసుకున్న వ్యక్తితో ఎలాంటి సంబంధం లేదని ఫైనాన్స్ కంపెనీ వాళ్ళు తమను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ప్రజావాణిలో బాధితులు ఫిర్యాదు చేశారు.

# భారత రాష్ట్ర సమితి పార్టీ సమీక్ష సమావేశం...

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి ...**
**- భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



మెట్ పల్లి మే 26 (వుదయం విలేఖరి): మల్లాపూర్ మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మల్లాపూర్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఆర్ఏస్ పార్టీ అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని ఈ నేపథ్యంలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ప్రజలలో ఉందని కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా సరిగ్గా నెరవేర్చలేకపోయారని అబద్ధపు ప్రచారాలు చెప్పి గద్దెనిక్కారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గౌ రు నాగేష్ దేవ మల్లయ్య మల్లాపూర్ మండల మాజీ సర్పంచులు ఉప సర్పంచులు మాజీ ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య



ఊర్కొండ న్యూస్ 26 (వుదయం ప్రతినిధి): ఈరోజు జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను సందర్శించడం జరిగింది. జకినాలపల్లి నర్సరీని సందర్శించి నర్సరీలో ఈత మొక్కలు పెంచుటకు సూచనలు చేయగా, ఇదివరకే ఈత పండ్లు సేకరించినవాటిని ప్రాసెస్ చేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి తెలియజేయడం జరిగింది. గ్రామంలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ గురించి, ఈజీయస్ పనుల గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవడం జరిగింది. తదుపరి ఇప్పపహాడ్ గ్రామ నర్సరీని, గ్రామంలో జరుగుచున్న పారిశుధ్య పనులను పరిశీలించడం జరిగింది. వర్షాలు కురుస్తున్నందున పారిశుధ్యం విషయంలో జాగ్రత్తగా వ్యవహారించాలని తెలియజేయడం జరిగింది. అలాగే అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా పట్ల అప్రమత్తంగా వుండాలని అందరు కార్యదర్శులకు సూచనలు చేయడమైనది. ఈ గ్రామాల సందర్శనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహా, ఏపీఓ, శ్రీ ముస్తఫా, శ్రీమతి పద్మ పంచాయతీ కార్యదర్శులు, శ్రీ నర్సిములు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు. ఎంపీడీఓ ఊర్కొండ

# ఆరుగురు విద్యార్థుల డిబార్...

జగిత్యాల మే 26 (వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లాలో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉదయం కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో నలుగురు విద్యార్థులు కోరుట్ల ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల పరీక్షా కేంద్రంలో ఇద్దరు విద్యార్థులను రాష్ట్ర పరిశీలన బృందం డిబార్ చేసింది సోమవారం ఉదయం జిల్లా వ్యాప్తంగా 1970 మంది విద్యార్థులు గాను 1870 మంది విద్యార్థులు హాజరయ్యారు అదేవిధంగా మధ్యాహ్నం 581 మంది విద్యార్థులకు గాను 541 మంది విద్యార్థులకు పాదరీక్షకు హాజరయ్యారు కథలాపూర్ కోరుట్ల రెండు పరీక్షా కేంద్రాలలో మినహా జిల్లాలోని మిగతా పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి.

# జిల్లాలోని విత్తన ఎరువుల డీలర్లతో సమావేశం...

**- గడువు తీరిన విత్తనాల అమ్మకాలు పూర్తిగా నిషేధం...**
**- ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర అమ్మకూడదు...**
**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**





జగిత్యాల మే 26 (వుదయం ప్రతినిధి): జిల్లాలోని విత్తన ఎరువుల డీలర్లతో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ వ్యవసాయాధికారి తో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో కచ్చితంగా బిల్లు తీసుకోవాలని విత్తనాల అమ్మకపు ధర ఎప్పటికీ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ఉండకూడదని విత్తనాలు గడువు తేదీని తప్పకుండా పరిశీలించాలన్నారు లైసెన్సులు లేకుండా విత్తనాలు అమ్మకూడదని బీటీ 3 కాటన్ విత్తనాలు లూస్ విత్తనాలు నకిలీ విత్తనాలు గడువుతీరిన విత్తనాలు అమ్మకాలను పూర్తిగా నిషేధం ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని విత్తన డీలర్లు తగిన రికార్డులను నిర్వహించాలని ప్రతి మండలంలో విత్తన టాస్కోర్స్ ఉండి వీటిలో మండల వ్యవసాయ అధికారి ఉప ఇన్స్పెక్టర్లు ఉంటారు అన్ని విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేస్తారు విత్తనాల సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే మండల వ్యవసాయ అధికారి సహ వ్యవసాయ సంచాలకులు లేదా జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు.

**ఎరువుల విషయమై...**

ఎరువులు కేవలం ఈపాస్ ద్వారానే అమ్మాలి యూరియా ఎంఆర్పి కంటే ఎక్కువ ధరకు అమ్మితే తీవ్ర చర్యలు తీసుకోబడతాయి ఈ పాస్ డేటా గ్రౌండ్ బ్యాలెన్స్ సరైనవిగా ఉండాలి యూరియా పంపిణీ కేవలం రైతుల ఆధార్ కార్డు ఆధారంగా చేయాలన్నారు ఎరువులపై ఏమైనా సమస్యలు ఉన్నా రైతులు మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ సంచాలకులు జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

లక్షెట్టిపేట, మే 26 (వుదయం ప్రతినిధి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పేకాట స్థావరంపై ఎస్ఐ గోపతి సురేష్ సిబ్బందితో కలిసి సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు పేకాటరాయుళ్లను పట్టుకోగా ఒకరు పరార్ అయ్యారని అన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పట్టుకున్న నిందితుల నుండి రూ.1860 తో పాటు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టుబడ్డ నిందితులు చుంచు రత్నాకర్, దుర్గం భీమలింగు, ఆవునూరి శంకరయ్య, కాంద్రపు తిరుపతి పారిపోయినట్టు తెలిపారు. ఈ దాడిలో ఎస్సై తో పాటు కానిస్టేబుల్ సత్యనారాయణ, ప్రేమ్ కుమార్ ఉన్నారు.

## నారాయణఖేడ్ మండలం జుకల్ రైతువేదిక లో నారాయణఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు

కె. నూతన్ కుమార్ అధర్యంలో ఫర్టిలైజర్ డీలర్స్ అందరికి కోరమండల్ కంపెనీ వారు సంగారెడ్డి జిల్లాకు ఈపాస్ మెషిన్లు ఆండ్రాయిడ్ వెర్షన్ 1 మెషిన్లు ఇవ్వడం జరిగింది .ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే ఎరువులు రైతులకు ఇవ్వాలి అని రైతులు ఎరువులు తీసుకునే సమయంలో ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకొని ఎరువులు తీసుకోని వెళ్ళాలి అని చెప్పడం ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయడం, ఈపాస్ మెషిన్లో నమోదు చేయడం స్టాక్ బోర్డు రాయడం తప్పనిసరిగా చేస్తూ అధిక ధరలకు అమ్మిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలియ చేయడం జరిగింది .పత్తి విత్తనాలు అధిక ధరలకు అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలియ చేయడం జరిగింది. రసీదులు తప్పనిసరిగా రైతులకు ఇవ్వాలని తెలియ చేయడం జరిగింది.అన్ని రకాల కంపెనీలు ఒకటే అని చెప్పడం జరిగింది.నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఇవ్వాలని ఎవరైనా నాసిరకం విత్తనాలు కానీ ఎరువులు కానీ పురుగు మందులు కానీ అమ్మిన తెచ్చిన కానీ వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాని తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ ప్రసాద్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు శంకర్, మహేష్, వెంకటేశం, ప్రవీణ్ చారీ, హరికృష్ణ, ఆసియ బేగం శ్రీకాంత్ రాహుల్ అదే విధంగా కోరమండల్ కంపెనీ ప్రతినిధులు ప్రసాద్, సుధర్షన్ రెడ్డి, అన్ని మండలాల ఫర్టిలైజర్ డీలర్స్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతంగా స్పీడ్ ఆఫ్ చేయాలి...

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**- ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి**
**- వివరాలను వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి**



జగిత్యాల మే 26 (వుదయం ప్రతినిధి) జిల్లాలో వరి ధాన్యం కేంద్రాలలో ఉన్నటువంటి ధాన్యం ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సోమవారం జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం సోమన్ పల్లి గ్రామం ధర్మపురి మండలం జైన గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యం కేంద్రాల్లో తడిసినటువంటి ధాన్యం ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు వెంటనే తరలించాలని కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లర్లకు పంపించాలని అధికారులకు ఆదేశించారు ప్రతి రోజు మిల్లులకు పంపాలి రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు కొనుగోలు సెంటర్లలో ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు రైతులు అప్రమత్తంగా ఉండాలని వేగవంతంగా పూర్తి చేయాలని రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ఆదేశించారు సెంటర్ ఇంచార్జ్ అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డిఎం జితేంద్ర ప్రసాద్ జగిత్యాల రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్ ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వండి...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చేదలు సత్యనారాయణ**



కోరుట్ల మే 26 (వుదయం ప్రతినిధి): కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు డాక్టర్ అంజన్ కుమార్ విచ్చేయగా ఈ సందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చెదలు సత్యనారాయణ కు అవకాశం ఇవ్వాలని కోరుతూ అందరూ ఏకతాటిపై వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా చేదలు సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో నూతన జిల్లాలు ఏర్పాటు సమయంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరగా అప్పటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అందరు కూడా అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కు అవకాశం ఇవ్వాలని కోరగా తాను తప్పుకొని లక్ష్మణ్ కుమార్ కు అవకాశం ఇవ్వడం జరిగిందని ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని కోరుతూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు డాక్టర్ అంజన్ కుమార్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ తోట్ల అంజయ్య కల్లెడ గంగాధర్ పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం...



కోరుట్ల మే 26 (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో భాగంగా ఏఐసీసీ పరిశీలకురాలు మీనాక్షి నటరాజ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా పరిధిలోని వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా మండలం కేంద్రంలో సమావేశం నిర్వహించారు అనంతరం గ్రామ అధ్యక్షులు మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు సోమవారం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపుర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పిసిసి రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు వైద్యుల అంజన్ కుమార్ విచేయగా ఆయనకు పుష్ప గుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అజీమ్ కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తోట్ల అంజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగిత్యాల జిల్లా మున్నారు కాపు అధ్యక్షులు చెదలు సత్యనారాయణ జిల్లా యూత్ కాంగ్రెస్ బీసీ సెల్ ఏస్సీ సెల్ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



# 4వ ఆర్థిక శక్తిగా భారత్



భారతదేశం ఇప్పుడు 4వ అతి పెద్ద ఆర్థి క శక్తివంత దేశంగా అవతరించిందని నీతి ఆయో గ్ కార్యనిర్వాహణాధికారి (సిఇఒ) బివిఆర్ సుబ్రమణ్యం తెలిపారు. ఈ కీలక మైలురాయి సాధన దిశలో మనం జపాన్‌ను వెనకకు నెట్టివేశామని వివరించారు. ఇది మనకు మనం చెప్పుకునే ప్రగ తి కాదని, ఐఎంఎఫ్ ఇతర అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు వెలువరించిన తాజా గణాంకాల, నివేదికల క్రమంలో వెలుగులోకి వచ్చిన సత్యం అని వివరించారు. తాను ఈ ప్రగతి పథం గురించి వివరిస్తున్న దశలో మన ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్ల స్థాయిలో బలోపేతంగా ఉందని తెలిపారు. ఇది మన నాలుగవ స్థానాన్ని నిర్ధారించింది. ఇం తటితో ఆగిపోకుండా మనకు అన్ని రకాలుగా భౌ గోళిక రాజకీయ, ఆర్థిక అనుకూల పరిస్థితులు పలు విధాలుగా ఊతం ఇస్తున్నాయని సిఇఒ చె ప్పారు. అమెరికా, చైనా, జర్మనీ తరువాతి స్థానం మనదే అని, ఈ ప్రగతి పథం వేగం మరింత ఇనుమడిస్తే ఇక మనం వచ్చే రెండేళ్లలోనే మూడవ ఆర్థిక శక్తివంత దేశంగా నిలుస్తామని తెలిపారు. గత ఏడాది చివరి వరకూ ఇండియా జపాన్ కన్నా వెనుక ఉండి, ఐదవ ఆర్థిక శక్తిగా జాబితాలో ఉం ది. అయితే జపాన్‌ను మనం తోసిరాజన్నామని తెలిపారు. ఎప్రిల్‌లో ఐఎంఎఫ్, వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ సంస్థల నివేదిక వెలువడింది. ఇందులో ఇండియా నాలుగవ ఆర్థిక శక్తి కానుందని తెలిపారని గుర్తు చేశారు. దేశ జిడిపి ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో 4.187 బిలియన్ డాలర్లు దాటుతుంది. ఇది జపాన్ ఆర్థిక శక్తిని దాటేయడం కిం దికి తీసుకోవచ్చు. ఇక తలసరి ఆదాయం క్రమంలో భారతదేశ వివరాలు ఐఎంఎఫ్ డేటా ప్రకారం చూస్తే ఏడాదిలో రెండింతలు అయింది. పలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విశ్వసనీయ ప్రతిష్టాత్మక నివేదికలలో కూడా భారత్ అజేయ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న వైనం స్పష్టం అవుతోందని సిఇఒ తెలిపారు. ఐఎంఎఫ్ తమ ప్రపంచ ఆర్థిక .పరిస్థితి నివేదికలో భారతదేశ ఆర్థిక రంగం 2025 26 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతం ఎదుగుదల ఉంటుందని విశ్లేషించింది. నిర్ణీత ఆరున్నర శాతంతో పోలిస్తే కొద్దిగా మందగమనం ఉంటున్నప్పటికీ పరిస్థితి ద్విగుణీకృత రీతిలో ఉందని తెలిపారని సిఇఒ చెప్పారు. ఈ విషయాలన్నింటిని సిఇఒ ఇటీవలి నీతి ఆయోగ్ భేటీలో పమర్పించిన వికసిత్ రాజ్య వికసిత్ భారత్ ఏ2047 నివేదికలో తెలిపారు. ఇంతకు ముందటి వరకూ బలహీన స్థాయి ఐదవ ఆర్థిక శక్తిగా మన దేశందశాబ్ద కాలంలో బలీయ ఆర్థిక శక్తివంత దేశంగా ఎదిగింది. ఇది ఇప్పుడు నాలుగో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారడం తిరుగులేని విజయం అని నీతి ఆయోగ్ నిర్వాహక అధికారి వివరించారు. ఇక భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్ణీత 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుని తీరుతుందని వివరించారు.



# దిగొస్తున్న బంగారం, వెండి ధరలు

నేడు మే 26న భారతదేశ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,807లుగా ఉంది. అదే విధంగా 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,989లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.7,355లు పలుకుతోంది. పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. అటువంటి పరిస్థితిలో మీరు బంగారం, వెండి కొనాలని ఆలోచిస్తుంటే, లేదా బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్టయితే..ఇది మీకు సరైన సమయం అని చెప్పాలి. ఎందుకంటే%%ప్రస్తుతం పసిడి పరుగులకు చిన్న కళ్లెంపడినట్టుగా కనిపిస్తుంది. బంగారం, వెండి ధరలు ఏ రోజు కారోజు తగ్గినట్టే తగ్గి మళ్లీ అమాంతంగా పెరిగిపోతున్నాయి. కానీ, మే 26న గోల్డ్ రేట్ కాస్త దిగొచ్చింది. భారతదేశ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు కొనుగోలుదారులకు కాస్త ఊరటనిస్తున్నాయి. ఈరోజు ఇక్కడ బంగారం ధరలు తగ్గాయి. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. స్వల్ప హెచ్చుతగ్గులు మినహా సామాన్యులకు అందనంత ఎత్తులోనే పుత్తడి ధరలు ఉంటున్నాయి. నేడు మే 26న భారతదేశ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,807లుగా ఉంది. అదే విధంగా 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,989లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.7,355లు పలుకుతోంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,040, 24 క్యారెట్ల ధర రూ.98,220 గా ఉంది.హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల రేటు రూ.98,070 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

# ఆపిల్ ట్రంప్ బెదిరింపులకు తలొగ్గుతుందా?



భారతదేశంలో లేదా అమెరికా కాకుండా మరే ఇతర దేశంలో ఐఫోన్‌లను తయారు చేస్తే కనీసం 25 శాతం సుంకాలు చెల్లించాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం ఐఫోన్ తయారీదారు ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌ను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇంతలో చైనా- అమెరికా మధ్య సుంకాల యుద్ధం ప్రారంభమైన తర్వాత కంపెనీ తన ఉత్పత్తి కేంద్రాన్ని చైనా నుండి భారతదేశానికి మార్చడానికి పూర్తి సన్నాహాలు చేసింది. ఇప్పుడు మరో ప్రశ్న తలెత్తుతుంది. ట్రంప్ బెదిరింపులకు కుక్ తలొగ్గుతాడా? అని. కొన్ని వర్గాలను ఉటంకిస్తూ, ఆపిల్ వంటి ప్రధాన సాంకేతిక సంస్థ భారతదేశంలో తన తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదని కేంద్ర ప్రభుత్వం ఆశావాదంతో ఉందని CNN-News18 నివేదించింది. ఇందులో కంపెనీ రాజకీయ ఒత్తిడి కంటే దాని లాభాలకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుంది. భారతదేశంలో ఐఫోన్‌లను తయారు చేయడం వల్ల తక్కువ ఖర్చులు, ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు, మెరుగైన సరఫరా మొదలైన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ప్రయోజనాలకు కంపెనీ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ట్రంప్ ఒత్తిడి ఉన్నప్పటికీ ఆపిల్ లాభాల మార్జిన్లను పరిశీలిస్తుందని తాను విశ్వసిస్తున్నానని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ప్రస్తుతం, ఆపిల్ యునైటెడ్ స్టేట్స్‌లో స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేయడం లేదు. చాలా ఐఫోన్‌లు చైనాలో తయారవుతున్నాయి. అయితే భారతదేశం ఇప్పుడు ఆపిల్ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 15 శాతం వాటాను కలిగి ఉంది. ఇది సంవత్సరానికి దాదాపు 40 మిలియన్ యూనిట్లు. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ తన ఐఫోన్‌లలో 60 శాతానికి పైగా భారతదేశంలో తయారు చేసింది. దీని ఉత్పత్తి విలువ $22 బిలియన్లు అని అంచనా.

# కేంద్రం బిగ్ షాక్..

## ఈ నంబర్లపై యూపీఐ లావాదేవీలు నిలిపివేత!



భారత ప్రభుత్వం ఒక పెద్ద ప్రకటన చేసింది. ఇప్పటి నుండి అనేక మొబైల్ నంబర్లకు UPI చెల్లింపులు చేయలేరు. దేశంలోని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆర్థిక మోస ప్రమాద సూచిక సాంకేతికతను ప్రవేశపెట్టింది. ఈ సేవ అన్ని మొబైల్ నంబర్‌లను విశ్లేషిస్తుంది. వాటిలో ఇది అధిక-రిస్క్ మొబైల్ నంబర్‌లపై యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేస్తుంది. దేశంలో ఆర్థిక నేరాలను గుర్తించి నిరోధించడానికి ఈ కొత్త సాధనాన్ని రూపొందించామని ప్రభుత్వం తెలిపింది. 'దేశంలో సురక్షితమైన ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి రూపొందించబడిన ఒక పెద్ద డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లో ఈ కొత్త FRI వ్యవస్థ భాగం' అని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు యూపీఐ లావాదేవీల నష్టాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. వీటిలో PhonePe, BharatA, Paytm, Google Pay వంటి పెద్ద కంపెనీలు ఉన్నాయి. భారతదేశంలోని మొత్తం యూపీఐ లావాదేవీలలో 90 శాతం ఈ ప్లాట్‌ఫామ్‌లకే పరిమితం అయ్యాయి.

ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ ప్రాథమికంగా ఏదైనా సైబర్ నేరంలో పాల్గొన్న లేదా ధృవీకరణ ప్రక్రియకు ప్రమోట్ చేయబడని లేదా నియంత్రణ సంస్థ నియమాలను ఉల్లంఘించిన మొబైల్ నంబర్‌లను గుర్తిస్తుందని టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సాంకేతికత ఈ సంఖ్యలన్నింటినీ రిస్క్ ఆధారంగా ఈ క్రింది విధంగా విభజిస్తుంది. మీడియం, హై, సీరియస్‌లీ హై. ఈ విభజన నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా (UPI లావాదేవీలు) ప్రకారం జరుగుతుందని తెలిపింది. ఈ విభజన జాబితా అన్ని వాటాదారులకు రియల్-టైమ్ ప్రాతిపదికన పంపిస్తుంది. ప్రమాదకర మొబైల్ నంబర్లను త్వరగా గుర్తించడం సులభం అవుతుంది. ఒక వ్యక్తి అంత హై-రిస్క్ మొబైల్ నంబర్‌లో యూపీఐ లావాదేవీ చేయడానికి వెళితే,

ఆ యూపీఐ యాప్ ఆటోమేటిక్‌గా ఆ లావాదేవీలన్నింటినీ ఆపి బ్లాక్ చేస్తుంది. కస్టమర్‌కు మరో హెచ్చరిక సందేశం పంపిస్తుంది. అలాగే యూపీఐ ద్వారా మీడియం-రిస్క్ నంబర్‌కు డబ్బు పంపేటప్పుడు కస్టమర్‌లకు హెచ్చరిక సందేశం పంపిస్తుంది. లావాదేవీని మాన్యువల్‌గా పూర్తి చేయమని అడుగుతారు

# ఇండియన్ స్టార్టప్‌తో జతకట్టిన యమహా..



యమహా కంపెనీ త్వరలో రివర్ ఇండి ఆధారంగా సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. రాబోయే యమహా ఈవీకు ఆర్‌వై 01 అనే కోడ్ నేమ్ కూడా ఉంది. రివర్ ఇండి ఈవీ స్కూటర్ మాదిరిగానే బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ, పవర్ ట్రెయిన్‌ను ఉపయోగిస్తుందని పలు నివేదికల ద్వారా స్పష్టమైంది. జపాన్‌కు చెందిన యమహా మోటార్ కంపెనీ ఫిబ్రవరి 2024లో రివర్ ఇండి కంపెనీ సుమారు 40 మిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టింది. రివర్ ఇండీ భాగస్వామ్యంతో కొత్త యమహా ఆర్‌వై01 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ పండుగ సీజన్‌తో ఉత్పత్తి ప్రారంభించి ఈ సంవత్సరం చివరి నాటికి లాంచ్ అవుతుందని భావిస్తున్నారు.ఈ కొత్త ఈవీ భారతదేశం, అమెరికా, యూరప్లోని యమహా గ్లోబల్ ఇంజనీరింగ్ బృందాలు అభివృద్ధి చేస్తున్నాయి. యమహా డిజైన్ మరియు బ్రాండ్ ఎథోస్‌తో వచ్చే ఈ స్కూటర్ లాంచ్ అయినా ఇంజనీరింగ్, టెస్టింగ్, పరిశోధన, అభివృద్ధి, అన్నీ రివర్ కంపెనీ ద్వారా నిర్వహిస్తారు. డిజైన్ ఫైనల్ అయిన తర్వాత యమహా ఆర్‌వై ఈవీ స్కూటర్‌ను బెంగళూరులోని రివర్ కంపెనీ తయారు చేస్తుంది. ఇక్కడి నుంచే ఈ స్కూటర్ ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారు. దీని వల్ల దేశంలో ఉత్పత్తి పరిమాణం పెరుగడంతో ఖర్చులు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. యమహా వంటి గ్లోబల్ కంపెనీ పవర్ ట్రెయిన్, ఇంజనీరింగ్, బ్యాటరీ ఇంటిగ్రేషన్, టెస్టింగ్తో కూడిన భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్‌ను విశ్వసించడం శుభపరిణామమని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల కోసం పెరుగుతున్న పరిశోధన, అభివృద్ధి, తయారీ సామర్థ్యాలకు నిదర్శనంగా ఈ భాగస్వామ్యంగా సాక్ష్యంగా నిలుస్తుందని నివేదికల్లో స్పష్టం చేస్తున్నారు. యమహా ఆర్‌వై 01 భారతదేశంలో ప్రారంభిస్తే టీవీఎస్ ఐక్యూబ్, ఏథర్ రిజ్టా, బజాజ్ చేతక్, హీరో విడి వీ1 వంటి ఈవీ స్కూటర్లకు గట్టి పోటినిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# నిన్న యాపిల్.. నేడు శామ్‌సంగ్



భారత్‌లో తయారైన ఐఫోన్లను అమెరికాలో ఎక్కడ విక్రయించినా ఇరవై ఐదు శాతం సుంకం విధిస్తానని యాపిల్ కంపెనీని హెచ్చరించిన కొన్ని గంటలకే దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శామ్‌సంగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. శామ్‌సంగ్ సహా అమెరికా వెలుపల తయారయ్యే ఏ కంపెనీ ఫోన్ అయినా వాటికి టారిఫ్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఓవల్ కార్యాలయం వెలుపల ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ 'మరిన్ని కంపెనీలూ సుంకాలు చెల్లించాల్సిందే. అది శామ్‌సంగ్ కావచ్చు. ఐఫోన్‌ను ఉత్పత్తి చేసే మరో కంపెనీ కావచ్చు. ఆ కంపెనీలు తమ ఫోన్లను ఇక్కడ తయారు చేస్తే సుంకం ఉండదు' అని చెప్పారు. యాపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు సుంకాల విషయాన్ని గతంలోనే చెప్పానని ట్రంప్ అంతకుముందు అన్నారు. 'అమెరికాలో విక్రయించే మీ ఐఫోన్లు ఇక్కడే తయారు కావాలని, అంతే కానీ భారత్‌లోనో మరో చోటో తయారైతే సుంకాలు విధించక తప్పదని చాలాకాలం క్రితమే ఆయనకు తెలిపాను. ఒకవేళ వేరే దేశంలో ఐఫోన్‌ను తయారు చేస్తే యాపిల్ కంపెనీ కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుంది' అని అన్నారు. యాపిల్ కంపెనీ భారత్‌కు వెళ్లి అక్కడ ప్లాంట్లు నిర్మిస్తే తనకేమీ అభ్యంతరం లేదని, అయితే అది టారిఫ్ లేకుండా అమెరికాలో తన ఉత్పత్తులను అమ్మలేదని ఓవల్ కార్యాలయం వద్ద ట్రంప్ స్పష్టం చేశారు. 'ప్లాంట్లు నిర్మించడానికి భారత్ వెళతానని టిమ్ చెప్పారు.

# జాతీయం - అంతర్జాతీయం



## తాజ్‌మహల్ వద్ద అత్యంత అధునాతన యాంటీ డ్రోన్ వ్యవస్థ

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన తాజ్‌మహల్‌కు ముప్పు వాటిల్లుతుందనే బెదిరింపుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. గగనతలంలో తలెత్తే ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అత్యాధునిక యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్ ప్రాంగణంలో యాంటీ డ్రోన్ వ్యవస్థను నెలకొల్పుతామని, ఇది 7 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తుందని భద్రతా వ్యవహారాల పర్యవేక్షణాధికారి ఏసీపీ సయ్యద్ అరిబ్ అహ్మద్ తెలిపారు. ప్రస్తుతం ప్రధాన గోపురం నుంచి 200 మీటర్ల పరిధిలో ఈ వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుందని, ఈ ప్రాంతంలోకి ఏదైనా డ్రోన్ ప్రవేశిస్తే దాని సిగ్నల్స్‌ను గుర్తించి, స్వయంచాలకంగా జామ్ చేసి పని చేయకుండా చేస్తుందని ఆయన వివరించారు. దీనిని 'స్టాప్‌కిల్'గా వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ యాంటీ డ్రోన్ వ్యవస్థ నిర్వహణపై పోలీసు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని, త్వరలోనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు.

## అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లో

పాకిస్తాన్ భారతదేశాన్ని తన అస్తిత్వానికి ముప్పుగా పరిగణిస్తుండగా, భారత్ చైనాను ప్రథమ శత్రువుగా, పాకిస్తాన్ ను మరో శత్రువుగా, భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నదని అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ పేర్కొంది. 2025లో ప్రపంచానికి ముప్పుగా పరిణమిస్తున్న అంశాలపై అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఓ నివేదిక రూపొందించింది. భారత ప్రధాని నరేంద్రమోడీ రక్షణ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతతో ప్రపంచ నాయకుడుగా అవతరిస్తున్నారని, చైనా ను ఎదుర్కొనే దృష్టితో భారత్ ను బలమైన సైనిక శక్తిగా రూపొందించడంపై దృష్టి పెట్టారని ఈ నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారతదేశం చైనాను ప్రధాన శత్రువుగా చూస్తూనే, పాకిస్తాన్ ను తక్షణ భద్రతా సమస్యగా పరిగణిస్తున్నదని, ముఖ్యంగా మేలో భారత్–పాక్ సైన్యాలు పరస్పరం దాడులకు దిగిన తర్వాత ఈ భావన పెరిగిందని నివేదికలో పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ లోని పహల్గాం లో టెర్రరిస్ట్ లదాడి, మే 7న భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, పాక్ లోని టెర్రరిస్ట్ మౌలిక సదుపాయాలపై దాడులు, మే 7 నుంచి మే 10 వరకూ రెండు సైన్యాలు డ్రోన్లు, క్షిపణులు, మందుగుండు సామగ్రితో దాడులకు పాల్పడడం, మే 10న కాల్పుల విరమణకు అంగీకరించిన అంశాలను అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నివేదికలో సమగ్రంగా వివరించింది. చైనా ప్రభావాన్నిదీటుగా ఎదుర్కొనేందుకు, ప్రపంచ నాయకత్వ పాత్రను మరింత పెంచుకునేందుకు భారతదేశం ముఖ్యంగా హిందూ మహా సముద్ర ప్రాంతంలో ద్వైపాక్షిక భాగస్వామ్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆ నివేదిక లో పేర్కొన్నారు. భారతదేశం– చైనా సరిహద్దు వివాదాన్ని, 2020 లో రెండు దేశాల మధ్య ఘర్షణ ను కూడా నివేదిక ప్రస్తావించింది,. ఆ తర్వాత కూడా సరిహద్దు వివాదం పరిష్కారం కాలేదని పేర్కొన్నది. భారతదేశం సైనిక ఆధునీకరణకు, మేడ్ ఇన్ ఇండియా ప్రోత్సాహంతో దేశీయ రక్షణ పరిశ్రమలకు ఇస్తున్న ప్రాధాన్యం, అణుసామర్థ్యం పెంచుకోవడం, అగ్ని –1, ఎంఆర్ బిఎం, అగ్ని –5 పరీక్షల విజయవంతం అన్ని అంశాలనూ, రష్యా – భారత సంబంధాలను కూడా అమెరికా ఏజెన్సీ నివేదికలో ప్రస్తావించింది.

## అమెరికాకు బంగ్లాను అమ్మేస్తున్నారు



మహమ్మద్ యూసస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీ ని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు. డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూ అనుకోలేదని షేక్ హసీనా వివరించారు.

## ఉగ్రవాదులను లోపలికి చొరబడి కొడుతాం



పాకిస్థాన్ కేంద్రీకృత ఉగ్రవాదంపై ఉపేక్ష ఉండదు. దెబ్బకు గట్టి దెబ్బ బారతదేశ విధానం అని కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి ఇతర చర్యలు, భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల బృందాలు పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా థరూర్ నాయకత్వపు బృందం ఆదివారం అమెరికాలో మీడియాతో మాట్లాడింది. పహల్గాం ఉగ్రదాడి తరువాతి క్రమంలో రివాజు మారింది దెబ్బకు దెబ్బ , మరింత గట్టి దెబ్బ తప్పదని భారత్ రుజువు చేసిందని ఈ కీలక ఎంపిల బృందం నేత థరూర్ తెలిపారు. పాక్‌లో కూర్చోవడం, ఇండియాలో ఉగ్రదాడులకు పాల్పడటం, అమాయకులను చంపివేయడం, తమకేమీ కాదని తప్పించుకుందామంటే ఇక కుదరదు. ఉగ్రదాడులకు పాల్పడ్డ వారు ఎక్కడున్నా , వారిని పసిగట్టి , వారిని ఎంచుకుని దెబ్బ తీయడం ఇప్పటి మన పంథా అయిందని థరూర్ తెలిపారు. ఉగ్రవాదం ఎంచుకుని పౌరుల ప్రాణాలతో సయ్యాటకు దిగాలని అనుకుంటే అటువంటి వారు ఇక మూల్యం చెల్లించుకోవాల్సిందే అని థరూర్ తెలిపారు. థరూర్ సారధ్యపు ఎంపిల బృందం అమెరికా సహా బ్రెజిల్, కొలంబియా, బ్రెజిల్, గియనా, పనామా, కొలంబియాలలో పర్యటిస్తుంది. పాకిస్థాన్ ఉగ్ర వైఖరిని ఎండగట్టేందుకు భారతదేశ విశ్వ యత్నాల్లో భాగంగా ఎంపిల బృందాలు ఖరారు అయ్యాయి. న్యూయార్క్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ంపిల బృందం కొందరు నిర్ణీత ఎన్ఆర్ఐ ప్రముఖులతో ఇష్టాగోష్టిగా మాట్లాడింది. చర్యకు ప్రతిచర్య కటువుగా ఉంటుందనేది ఇప్పుడు శత్రువుకు తెలిసివచ్చేలా చేశామని థరూర్ తెలిపారు. పాక్‌లో తిష్టవేసుకోవడం , దాడులు సాగించడం , తాము భద్రం అనుకునే వీరికి ఇవి కాలం చెల్లేరోజులే అవుతాయని హెచ్చరించారు. భారత్ ఏ చర్యను ముందుగా ఆరంభించదు. అయితే ఎదుటి పక్షం ఏదైనా చేపడితే ఇందుకు ప్రతిగా సమాధానం గట్టిగానే ఉంటుందని ఆపరేషన్ సిందూర్‌తో తేటతెల్లం అయిందని కాంగ్రెస్ పెద్దల అధికారిక సమ్మతి లేకుండానే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపిల బృందానికి నాయకత్వం వహిస్తున్న థరూర్ తెలిపారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులకు ఇప్పుడు తొలిసారి సరైన సందేశం వెలువరించడం జరిగిందని తెలిపారు. ఉగ్రవాదులు ఆరంభించారు, దీనికి భారత్ ధీటుగా స్పందించింది. 88 గంటల నిడివి యుద్ధంలో ఏం జరిగిందనేది అందరికీ తెలుసునని చెప్పారు. థరూర్ బృందంలో జెఎంఎం ఎంపి సర్ఫరాజ్ అహ్మద్, టిడిపి నుంచి గంటి హరీష్ గంటి మాధుర్ బాలయోగి, బిజెపికి చెందిన సుశాంక్ మని త్రిపాఠీ, బిజెపికే చెందిన భువనేశ్వర కల్తియా ఇతరులు ఉనారు. ఈ ఎంపీల బృందం శనివారం ఇక్కడికి వచ్చింది.

## ఆర్జేడీ పార్టీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణ



పాట్నా: ఆర్జేడీ నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ను పార్టీ అధినేత లాలు ప్రసాద్ పార్టీ నుంచి ఆరేళ్లపాటు బహిష్కరించారు. నైతిక విలువలు విస్మరించినందుకు ఈ చర్య తీసుకున్నట్లు లాలూ ప్రసాద్ వివరించారు. తేజ్ ప్రతాప్ సోషల్ మీడియాలో తన వ్యక్తిగత సంబంధాలపై పోస్ట్ పెట్టి, తర్వాత తొలగించినా, ఆ పోస్ట్ పై సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఐశ్వర్య తో చాలా కాలంగా రిలేషన్ షిప్ లో ఉంటే , 2018లో తేజ్ ప్రతాప్ ఎందుకు పెళ్లి చేసుకున్నారని చాలా మంది నిలదీశారు.దీంతో తేజ్ ప్రతాప్ నైతిక విలువలను విస్మరించడం సామాజిక న్యాయంకోసం ఆర్జేడీ సాగిస్తున్న పోరాటాన్ని బలహీనపరుస్తుందని లాలూ అన్నారు.తేజ్ ప్రతాప్ కార్యకలాపాలు, ప్రజా ప్రవర్తన, బాధ్యతారహితమైన ప్రవర్తన తమ కుటుంబ విలువలకు అనుగుణంగా లేవని, ఈ పరిస్థితిలో అతడిని పార్టీ నుంచి, కుటుంబం నుంచి తొలగిస్తున్నానని లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఇకనుంచి అతనికి పార్టీలోనూ, కుటుంబంలోనూ ఎలాంటి పాత్ర ఉండదన్నారు. ఆరేళ్లపాటు పార్టీ నుంచి వేటు వేశారు. తేజ్ ప్రతాప్ సోషల్ మీడియాలో ఫేస్ బుక్ లో ఒక పోస్ట్ పెట్టి తొలగించాడు. ఆ పోస్ట్ లో తన ప్రొఫైల్ లో ఒక అమ్మాయి ఫోటో ఫోటో పెట్టి ఆమె అనుష్క యాదవ్ అనీ, ఆమెతో 12 ఏళ్లు రిలేషన్ షిప్ లో ఉన్నానని చెప్పారు. 2018లో తేజ్ ప్రతాప్ యాదవ్ ఆర్జేడీ మాజీ మంత్రి చంద్రికా రాయ్ కుమార్తె ఐశ్వర్యను వివాహం చేసుకున్నాడు. కొన్ని నెలల తర్వాత వారిద్దరూ విడిపోయారు. దీంతో ఆర్జేడీ కార్యకర్తలతో సహా పలువురు తేజ్ ప్రతాప్ దుమ్మెత్తి పోస్తూ, ఎవరితోనో రిలేషన్ షిప్ పెట్టుకుని , ఐశ్వర్యను ఎందుకు పెళ్లి చేసుకున్నాడు. ఎందుకు విడిచి పెట్టాడు.. నైతిక బాధ్యతలేదా అని విమర్శించారు. తేజ్ ప్రతాప్ తన చర్యలతో కుటుంబం పరువు, పార్టీ పరువు తీస్తున్నాడన్న ఆగ్రహంతో లాలూ ప్రసాద్ అతడిపై చర్య తీసుకున్నారు.

## మయన్మార్‌లో ఓడలు మునిగి 427 మంది రోహింగ్యాలు మృతి

మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్టు ఐక్యరాజ్యసమితి శుక్రవారం వెల్లడించింది. మే9,10 తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్టు అంచనా వేసింది. ఈ విషయం నిర్ధారణ అయితే సముద్రంలో చోటు చేసుకున్న అత్యంత విషాదకర సంఘటనగా ఇది మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఓడల ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నట్టు ఐరాస అనుబంధ శరణార్థి విభాగం అంచనా వేస్తోంది. తొలిప్రమాదం మే 9న చోటు చేసుకోగా, 267 మందిలో 66 మంది బతికి బయటపడినట్టు ప్రాథమికంగా వెల్లడించింది. మే 10 న రెండో నౌక ప్రమాదానికి గురికాగా, 21 మంది బతికి బయటపడినట్టు సమాచారం. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌లో నివసిస్తుంటారు. కానీ సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు గాను లక్షలాది రోహింగ్యాలు 2017లో బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. మయన్మార్‌లో గత ఏడాది సైనిక తిరుగుబాటు అనంతరం , వారి వలసలు మరింత పెరిగాయి. దీంతో దక్షిణ బంగ్లాదేశ్ లోని శరణార్థ శిబిరాలు కిక్కిరిసి పోయాయి. అక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లి పోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ సందర్భంగా ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. 2024లో సముద్రం లోనే ప్రమాదం జరిగి 657 మంది రోహింగ్యాలు మృతి చెందారు.

## ఇండోనేషియా అధ్యక్షునితో చైనా ప్రధాని భేటీ

చైనా ప్రధాని లి కియాంగ్ ఆదివారం ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవొ సుబియాంటోతో భేటీ అయ్యారు. వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ మార్గాలపై చర్చలు జరపనున్నారు. బాహ్య సవాళ్లు పెరుగుతున్నప్పటికి ఈ ఏడాది చైనా ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధించిందని ఉద్ఘాటించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో ప్రతిష్టంభన కొనసాగుతోందని అన్నారు. ఏకపక్షవాదం, రక్షణ వాదం పెరుగుతున్నాయని, బెదిరింపు ప్రవర్తన పెరుగుతోందని అన్నారు.

ఆదివారం సాయంత్రం ఇండోనేషియా చైనా బిజినెస్ రిసెప్షన్‌లో లి కియాంగ్ ప్రసంగించనున్నారు.

ఆయనతో పాటు చైనాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు సుమారు 60 మంది ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఇండోనేషియాలో మూడు రోజుల పర్యటన కోసం శనివారం లి కియాంగ్ జకార్తా చేరుకున్నారు. ఇది ఈ ఏడాది లి కియాంగ్ మొదటి విదేశీ పర్యటన. ఇండోనేషియా, చైనాలు బ్రిక్స్‌లో భాగస్వామ్య దేశాలుగా ఉన్నాయి.

## అజేయ సైనిక శక్తి, అపార మోడీ యుక్తి





న్యూఢిల్లీ : దేశ సాయుధ త్రివిధ సైనిక బలగాల శక్తి సామర్థ్యాలను , ప్రధాని మోడీ నాయకత్వ పటిమను బిజెపి సారధ్య ఎన్‌డిఎ కొనియాడింది. ఈ మేరకు ఆదివారం ఇక్కడ జరిగిన ఎన్‌డిఎ విస్తృత సమావేశంలో తీర్మానం వెలువరించారు. ఈ సమావేశంలో ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , ఉప ముఖ్యమంత్రులు ఇతర నేతలు పాల్గొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సిందూర దశలో భారతీయ సైన్యం కనబర్చిన ధైర్యసాహసాలను ఈ సందర్భంగా భేటీలో ప్రస్తుతించారు. సకాలంలో సరైన మార్గ నిర్దేశనంతో , అంతకు మించిన జాతీయ సమన్వయంతో ప్రధాని మోడీ తమ నాయకత్వ లక్షణాలను కనబర్చారని పేర్కొంటూ తీర్మానం ఆమోదించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ప్రతిపాదిత తీర్మానాన్ని శివసేన నేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిన్ బలపర్చారు. భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని , మనో నిబ్బరాన్ని ఆపరేషన్ సిందూర మరో మారు సుస్పష్టం చేసిందని ఈ తీర్మానంలో తెలిపారు. క్లిష్ట పరిస్థితుల సమయంలో ప్రధాని మోడీ సమర్థవంతంగా వ్యవహరించారని నేతలు కితాబు ఇచ్చారు. ప్రధాని మోడీ ఎప్పుడూ సైనిక బలగాలను వెన్నుతడుతూ వచ్చారు. ఉగ్రవాదంపై పోరులో సైన్యం నిర్ణాయాత్మక చర్యలకు కేంద్రం మద్దతు ఇచ్చింది తరువాతి క్రమంలో చేపట్టిన ఆపరేషన్ సిందూరతో ఉగ్రవాదులకు వారి ప్రేరకులకు , తెరవెనుక మద్దతుదార్లకు ధీటైన చెంపచెళ్లు జవాబు ఇచ్చారని తెలిపారు. ఈ ఒక్కరోజు సమావేశానికి దాదాపుగా 19 మంది ముఖ్యమంత్రులు , ఉప ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో (%చీణూ వీవవ్‌ఆఅస్త్ర% ) హెూం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా తమ బిజెపి అధ్యక్ష బాధ్యతలతో తరలివచ్చారు. ముందుగా ఆపరేషన్ సిందూర ప్రస్తావన తరువాతి దశలో పలు జాతీయ రాజకీయ విషయాలు చర్చకు వచ్చాయని బిజెపి వర్గాలు ఆ తరువాత మీడియాకు తెలిపాయి. కులగణన, సుపరిపాలన, మూడో దఫా అధికారంలో మోడీ ప్రభుత్వం ఏడాది పాలన వంటి విషయాలు కూడా అజెండాలో చేరాయి. రాష్ట్రాలలో సుపరిపాలనా విధానాల రూపకల్పన , కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడం గురించి కూడా చర్చ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు.

## 4వ స్థానం .. క్రెడిట్ మోడీదే



జమ్మూ : భారత్ ఇప్పుడు జపాన్‌ను దాటేసి , నాలుగో ఆర్థిక శక్తివంత దేశం అయిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. ఆదివారం జమ్మూకు వచ్చిన ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలనలో సాధించిన సత్ఫలితాలు, సాగిన ప్రగతి ప్రతిఫలంగానే ఇప్పుడు భారత్ ఈ విశిష్టతను సాధించామని మంత్రి తెలిపారు. జాతికి ఇంతటి ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత ఆయనదే అన్నారు. నీతి ఆయోగ్ నివేదిక క్రమంలో భారత్ ప్రగతి పథం గురించి ప్రపంచానికి తెలిసింది. మన రక్షణ వ్యవస్థను మనం తీర్చిదిద్దుకున్నామని , 2014లో అధికారంలోకి వచ్చినప్పటి పరిస్థితితో పోల్చుకుంటే చాలా వ్యత్యాసం ఉందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యం భారత్‌కు కీలకం అని , ఈ దిశలోనే మనం ముందుకు సాగుతున్నామని , ఇప్పుడు మనం సంపాదించుకున్న 4వ ర్యాంకుతో తేటతెల్లం అయిందని మంత్రి విశ్లేషించారు. నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రహమణ్యం వెలువరించిన నివేదికలోని అంశాలు భారతీయులందరికీ సంతోషదాయకం అన్నారు. అన్నింటికి ముందు ఈ శుభవార్త పట్ల తాను ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని ప్రధాన మంత్రి కార్యాలయంలో సహాయ మంత్రి అయిన జితేంద్ర సింగ్ చెప్పారు.

## వివాదాలకు తావు ఇవ్వొద్దు...



న్యూఢిల్లీ: నాయకులు బహిరంగ ప్రకటనల విషయంలో సంయమనం పాటించాలని, లూజ్ టాక్ వద్దని, ప్రధాని మోదీ హెచ్చరించారు. ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ నాయకుల సమావేశంలో ప్రధాని ఇటీవల తలెత్తిన వివాదాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ఈ హితవు చెప్పారు. ఎన్డీఏ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సుపరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాకిస్తాన్ అభ్యర్థన మేరకే ఆపరేషన్ సిందూర్ తర్వాత కాల్పుల విరమణ ప్రారంభమైందని, దీనిలో మూడో దేశం ప్రమేయమే లేదని ప్రధాని పునరుద్ఘాటించారు.కొందరు పార్టీ నాయకులు విచక్షణారహితంగా చేస్తున్న ప్రకటనల పై ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. అనవసరమైన ప్రకటనలు, వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, క్రమశిక్షణతో కూడిన కమ్యునికేషన్ అవసరమని మోదీ స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్, హర్యానాకు చెందిన బీజేపీ నాయకులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వల్ల పార్టీ ఇబ్బంది కరమైన పరిస్థితి ఎదుర్కోవలసి వచ్చిందన్నారు మోదీ. ఆపరేషన్ సిందూర్ పై బ్రీఫింగ్ సందర్భంగా సాయుధదళాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కల్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యే విజయ్ షా అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారాన్ని రేపింది. అలాగే హర్యానా ఉప ముఖ్యమంత్రి జగదేష్ దేవ్డా సాయుధదళాలు ప్రదాని మోదీకి తలవంచాలని సూచించడం రాజకీయ వివాదానికి దారితీసింది. ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ఎన్డీఏ ముఖ్యమంత్రులు, డిప్యూటీ ముఖ్యమంత్రులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆపరేషన్ సిందూర్, కుల ప్రాతిపదికన జనగణన, సుపరిపాలన అందించాల్సిన అవసరం వంటి పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

## మధ్యప్రదేశ్‌లో దారుణ నిర్భయ ఘటన

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో నిర్భయ ఉదంతాన్ని తలదన్నే ఘటన జరిగింది. ఖాండ్వాలోని ఖాల్వా ఆదివాసీ ప్రాంతంలో గిరిజన మహిళ ప్రత్యక్ష నరకం అనుభవించి , దిక్కులేని చావుకు గురైంది. అక్కడి రోహిణి చౌక్‌లో మహిళపై సామూహిక మానభంగం జరిగింది, మర్మాయవంలో ఇనుపరాడ్ జొప్పించి అమానుష రీతిలో హింసించి ఈ ఇద్దరు పిల్లల తల్లిపై అత్యాచారం జరిగింది. తీవ్ర రక్తస్రావంతో ఆమె ఆ తరువాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. ఘటన గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న పోలీసులకు అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళ శరీర భాగాలు ఛిద్రం అయి పడి ఉండగా , పక్కన ఉన్న ఇంట్లో ఆమెను తొలుత ఆమె బిడ్డ కనుగొంది. శరీరం పక్కన గర్భాశయం వెలుపలికి వచ్చి ఉంది. అయినా కొన ఊపిరితో చిత్రవధకు గురైంది. ఘటన తెలియగానే గ్రామస్థులు గుమికూడారు. వారి ఫిర్యాదు మేరకుకేసు నమోదైంది. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. గ్యాంగ్‌రేప్, హత్యాచారం గా కేసు నమోదు అయింది.

# చక్కని ఆరోగ్యం



## ఉల్లి ఆకులలోని ఆరోగ్య రహస్యం..!

ఉల్లి ఆకులను క్రమంగా తీసుకోవటం వల్ల చర్మాన్ని బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతాయి. జిడ్డు సమస్య కూడా తగ్గుతుంది. సెబమ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అధిక యూరిక్ యాసిడ్ ఇటీవలి కాలంలో ఒక సాధారణ పరిస్థితి. కొన్నిసార్లు అది పెరిగితే ఇంటి నివారణలు లేదా చికిత్స అవసరం కావచ్చు. ఆకు కూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఈ విషయం మనందరికీ తెలిసిందే. అలాంటి ఆకు కూరల్లో ఉల్లి ఆకు కూడా ఒకటి. అవును ఉల్లిపాయలే కాదు ఉల్లి ఆకులను కూడా ఆహారంగా తీసుకోవచ్చు. వీటితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఉల్లి ఆకుల్లో ఫినోలిక్ ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్లు, సల్ఫర్ వంటి సమ్మేళనాలు కనిపిస్తాయి. ఇవి మీ చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడతాయని స్పష్టం చేశారు. ఉల్లి ఆకుల్లో విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. వీటిలోని పోషకాలు మరింత యవ్వనంగా కనిపించడానికి దోహదం చేస్తాయి. ఉల్లి ఆకులకు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. వీటిలోని సల్ఫర్ సమ్మేళనాలు చర్మానికి ఉపశమనం కలిగించటం లేదా చికాకును తగ్గించడంలో సహాయపడుతాయి. ఉల్లి ఆకులను క్రమంగా తీసుకుంటే మొటిమలు, తామర, సోరియాసిస్‌తో వంటి సమస్యలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. ఉల్లిపాయలు చర్మంలో తేమను పెంచడంలో సహాయపడతాయి. పొడిబారడాన్ని తగ్గించడానికి తోడ్పడుతాయి. ఉల్లి ఆకులను క్రమంగా తీసుకోవటం వల్ల చర్మాన్ని బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతాయి. జిడ్డు సమస్య కూడా తగ్గుతుంది. సెబమ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అధిక యూరిక్ యాసిడ్ ఇటీవలి కాలంలో ఒక సాధారణ పరిస్థితి. కొన్నిసార్లు అది పెరిగితే ఇంటి నివారణలు లేదా చికిత్స అవసరం కావచ్చు.

## ఇవి తింటే అంతే సంగతులు..!



శరీర బరువు తగ్గించుకోవాలంటే సరైన ఆహారం తీసుకోవడం చాలా చాలా అవసరం. కొన్ని రకాల ఆహార పదార్థాలు శరీరంలో కొవ్వును పెంచుతాయి అంటున్నారు వైద్య నిపుణులు. కాబట్టి అలాంటి వాటిని తగ్గించి ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోవడం ముఖ్యం. ఎక్కువ నూనెతో చేసిన వంటల్లో కొవ్వు, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తింటే బరువు పెరుగుతారు. నూనెలో వేయించినవి, జంక్ ఫుడ్స్ తినడం తగ్గించాలి. బదులుగా ఆవిరిపై ఉడికించినవి లేదా గ్రిల్ చేసిన ఆహారాలు ఆరోగ్యానికి మంచివి. కేకులు, కుకీలు వంటి వాటిలో చక్కెర చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని తరచుగా తింటే శరీరంలో ఎక్కువ శక్తి పేరుకుపోయి కొవ్వుగా మారి బరువు పెరుగుతారు. ఇలాంటి తీపి పదార్థాలను తక్కువగా తీసుకోవాలి. సోడా, కృత్రిమంగా తీపి కలిపిన డ్రింక్ లు ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. వీటిలో క్యాలరీలు, చక్కెర ఎక్కువగా ఉంటాయి. రోజూ వీటిని తాగితే బరువు పెరిగే ప్రమాదం పెరుగుతుంది. బదులుగా నీరు లేదా ఇంట్లో తయారు చేసిన పండ్ల రసాలు తాగడం మంచిది. ఐస్ క్రీమ్ లో చక్కెర, కొవ్వు ఎక్కువగా ఉంటాయి. ఎక్కువగా తింటే శరీరంలో క్యాలరీలు పెరిగి బరువు పెరుగుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఐస్ క్రీమ్ తినడం తగ్గించాలి లేదా తక్కువ కొవ్వు ఉన్న యోగర్ట్ లాంటివి ఎంచుకోవాలి. చీజ్ లో సోడియం, కొవ్వు ఎక్కువగా ఉంటాయి. దీన్ని ఎక్కువగా తినడం మానుకోవాలి. ఎక్కువ చీజ్ తింటే గుండె సమస్యలు, రక్తపోటు వచ్చే అవకాశం ఉంది. దీనికి బదులుగా తక్కువ కొవ్వు ఉన్న ఆహారాలను తీసుకోవడం మంచిది. ఫ్రెంచ్ ఫ్రైస్‌లో నూనె, ఉప్పు, పిండి పదార్థాలు (కార్బ్స్) ఎక్కువగా ఉంటాయి. ఇవి తింటే కొవ్వు శరీరంలో ఎక్కువగా పేరుకుపోయి బరువు పెరిగే ప్రమాదం ఉంది. బదులుగా బేక్ చేసిన లేదా ఆవిరిపై ఉడికించిన బంగాళాదుంప వంటకాలు ఆరోగ్యానికి మంచివి. వివిధ రకాల పండ్ల రసాలు.. ముఖ్యంగా దుకాణాల్లో దొరికేవి ఎక్కువ చక్కెరతో ఉండి బరువు పెరగడానికి కారణమవుతాయి. ఇంట్లోనే తాజా పండ్ల నుంచి రసం తీసుకుని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. బరువు తగ్గాలంటే కేవలం తక్కువ తినడమే కాదు.. సరైన ఆహారాన్ని ఎంచుకోవడం కూడా చాలా అవసరం. ఎక్కువ నూనె, చక్కెర, ఉప్పు ఉన్న ఆహారాలను దూరం పెట్టి.. శరీరానికి కావాల్సిన పోషకాలను అందించే ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. అలాగే రోజూ వ్యాయామం చేయడం కూడా బరువు తగ్గడంలో చాలా సహాయపడుతుంది.

## జీర్ణవ్యవస్థ ఎలా పని చేస్తుంది..?



మన శరీరంలో జీర్ణ వ్యవస్థ ఎంతో కీలకమైన భాగం. మనం తినే ఆహారాన్ని శక్తిగా, పోషకాలుగా మార్చే పని ఇది చేస్తుంది. నోటి నుండి మలద్వారం వరకు ఉండే ఈ వ్యవస్థలో అనేక భాగాలు సమన్వయంగా పని చేస్తాయి. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయడం ఆరోగ్యానికి చాలా అవసరం. మన శరీరంలోని అనేక కీలక వ్యవస్థలలో జీర్ణ వ్యవస్థ చాలా ముఖ్యమైనది. మనం తిన్న ఆహారాన్ని శరీరానికి కావాల్సిన శక్తిగా, పోషకాలుగా మార్చే ముఖ్యమైన పనిని ఇది చేస్తుంది. నోటి నుండి మలద్వారం వరకు ఉండే ఈ పొడవైన మార్గాన్ని జీర్ణవ్యవస్థ అంటారు. దీని పొడవు సుమారు 9 మీటర్లు ఉంటుంది. జీర్ణవ్యవస్థలో ముఖ్యంగా నోరు, గొంతు, ఫుడ్ పైప్, జీర్ణాశయం, చిన్న ప్రేగులు, పెద్ద ప్రేగులు, మలాశయం, మలద్వారం వంటి భాగాలు ఉంటాయి. ఈ భాగాలన్నీ కలిపి శరీరానికి అవసరమైన పోషకాలను గ్రహించే పనిని చేస్తాయి. మనం ఆహారాన్ని నోటిలో వేసుకున్నప్పుడు అది లాలాజలంతో కలుస్తుంది. నమలడం వల్ల ఆహారం చిన్న ముక్కలుగా మారుతుంది. లాలాజలం పిండి పదార్థాలను (కార్బోహైడ్రేట్స్) జీర్ణం చేయడం ప్రారంభిస్తుంది. సరిగ్గా నమలకుండా మింగితే జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. జీర్ణాశయానికి సంకోచించి, వ్యాకోచించే గుణాలు ఉంటాయి. అంటే అది ముడుచుకుంటుంది, సాగుతుంది. దీని లోపలి గోడలు ముడతలుగా ఉండి మ్యూకస్ అనే పొరతో కప్పబడి ఉంటాయి. ఇది ఆమ్లాల ప్రభావం నుండి పొట్ట గోడను కాపాడుతుంది. ఆహారం పొట్టలో కదులుతూ మరింత మెత్తగా మారుతుంది. ఆహారాన్ని విడగొట్టడానికి జీర్ణాశయం హైడ్రోక్లోరిక్ యాసిడ్ అనే ఆమ్లాన్ని విడుదల చేస్తుంది. ఇది పెప్సిన్ అనే ఎంజైమ్‌ను పని చేసేలా చేసి మాంసకృత్తులను (ప్రొటీన్స్) చిన్న అణువులుగా విడగొడుతుంది. అలాగే పిండి పదార్థాలు, కొవ్వులు కూడా ఇతర ఎంజైమ్‌ల సహాయంతో చిన్న ముక్కలుగా మారుతాయి. ఈ రసాయన చర్యలు జరగడానికి జీర్ణాశయంలో కోట్లాది సూక్ష్మ గ్రంధులు ఉంటాయి. ఇవి అవసరమైన ఆమ్లాలు, ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తూ జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. వీటి వల్లే మనకు ఆకలి అనిపించడం, ఆహారం సరిగ్గా జీర్ణం కావడం జరుగుతుంది. చివరగా చిన్న ప్రేగులు, పెద్ద ప్రేగులు ఆహారంలోని పోషకాలను గ్రహించి వాటిని రక్తంలోకి పంపిస్తాయి. మిగిలిన వ్యర్థ పదార్థాలు మలాశయం ద్వారా మల రూపంలో శరీరం నుండి బయటికి పంపబడుతాయి. జీర్ణవ్యవస్థ మన శరీర ఆరోగ్యానికి చాలా కీలకం. ఇది సరిగ్గా పని చేస్తేనే మనకు శక్తి, ఆరోగ్యం, ఉత్సాహం ఉంటాయి.

కాబట్టి ఆహారాన్ని బాగా నమలడం, తక్కువగా తినడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటివి జీర్ణవ్యవస్థకు మేలు చేస్తాయి.

## ఈ ఆకుల వల్ల కలిగే బెనిఫిట్స్?



ప్రకృతి మనకు అందించిన ఔషధ గుణాల కలిగిన మొక్కల్లో కర్పూరవల్లి ఒకటి. , కర్పూరవల్లి మన పూర్వీకుల వైద్య పద్ధతుల్లో ఒక ముఖ్యమైన స్థానం సంపాదించుకుంది. ఆధునిక జీవనశైలిలో సైతం దీని ప్రాముఖ్యత తగ్గలేదు. నేటి రసాయన ఆధారిత వైద్యం యుగంలో, కర్పూరవల్లిలాంటి సహజ మొక్కలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పైన ఫోటోల కనిపిస్తున్న మొక్కను చూశారా అదేదో పిచ్చిమొక్క అనుకునేరు. ఆయుర్వేదంలో దానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. దాని పేరు కర్పూరవల్లి. ఇండియన్ బోరేజ్ లేదా వామాకు అని కూడా పిలిచే దీన్ని ఒక అరుదైన మూలికగా చెబుతుంటారు. మందమైన ఆకులు, తేలికపాటి మృదువైన పూవులతో మసాలా కర్పూరం వాసన కలిగి ఉంటుంది. కర్పూరం వాసనను పోలిన ప్రత్యేక సువాసన ఉండటం వల్ల దీన్ని "కర్పూరవల్లి" అని పిలుస్తారు. చిన్నచిన్న కాండాలతో పెరిగే ఈ మొక్కను ఇంటి పెరట్లో ఎంచక్కా పెంచుకోవచ్చు. ఈ ఆకులతో బజ్జీలు వేసుకోవచ్చు.. పచ్చడి పెట్టుకోవచ్చు.. ఆకులను నీటిలో మరిగించి తాగొచ్చు.. లేదా సూప్‌లా కూడా చేసుకోవచ్చు. శ్వాసకోశ ఆరోగ్యం : జలుబు, దగ్గు, ముక్కు దిబ్బడ, నోటి పూత, గొంతు వాపు వంటి సమస్యలకు కర్పూరవల్లి ఆకుల రసం ఒక ప్రకృతి వైద్యంగా ఉపయోగపడుతుంది. ఈ ఆకులను కాచి ఆవిరి పట్టుకుంటే ఛాతీలో పేరుకున్న కఫం తొలగిపోతుంది. కర్పూరవల్లి కషాయం శ్వాసనాళాలు శుభ్రం చేయడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థకు మంచి మెడిసిన్:

కర్పూరవల్లి ఆకుల రసాన్ని తాగితే అజీర్తి, పొట్ట నొప్పి, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మ సమస్యల పరిష్కారం: కర్పూరవల్లి రసం చర్మ దద్దుర్లు, పొడిచర్మం వంటి సమస్యలకు ఉపశమనం ఇస్తుంది. , తామర వాపు, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులకు ఉపయోగపడుతుందట. గాయాలకు ఉపశమనం: కర్పూరవల్లి ఆకులను తరిగి, పేస్టులా చేసి గాయాలపై పెట్టితే ఉపశమనం కలుగుతుంది. ఇమ్యూనిటీ బూస్టర్: ఈ మొక్కలోని పౌష్టిక గుణాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. కర్పూరవల్లి మొక్కను చిన్న కాండాలను నాటడం ద్వారా పెంచుకోవచ్చు. ఎక్కువ నీరు అవసరం లేదు. సూర్యకాంతి ఉండే ప్రదేశంలో పెంచడం మంచిది.

## వెల్లుల్లిని వీటితో కలిపి అస్సలు తినకండి..



వెల్లుల్లిని ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. వెల్లుల్లి తినడం ద్వారా అనేక రకాల వ్యాధులు నయమవుతాయి. కానీ వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి అస్సలు తినకూడదు. వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని.. ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లిని ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. వెల్లుల్లి తినడం ద్వారా అనేక రకాల వ్యాధులు నయమవుతాయి. కానీ వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి అస్సలు తినకూడదు. వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని.. ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి వెల్లుల్లిని పోషకాల నిధిగా పిలుస్తారు.. ఇది చాలా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తూ.. ఆరోగ్యాన్ని పలు సమస్యల నుంచి కాపాడుతుంది. అంతేకాకుండా.

. ఖాళీ కడుపుతో వెల్లుల్లి నమిలి తినడం వల్ల అపారమైన ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు. అయితే.. వెల్లుల్లిని ఏ పదార్థాలతో కలిపి తినకూడదు.. నిపుణులు ఏం చెబుతున్నారు..? అనే వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం..

రక్తాన్ని పలుచబరిచే మందులు: వైద్య నిపుణుల ప్రకారం.. మీరు రక్తం పలుచబడే మందులు తీసుకుంటుంటే, వెల్లుల్లి తినకూడదు. ఎందుకంటే వెల్లుల్లి మరియు మందులు తీసుకోవడం వల్ల సమస్య పెరుగుతుంది. మద్యంతో తీసుకోకూడదు: వెల్లుల్లిని ఆల్కహాల్ తీసుకునే ముందు లేదా తర్వాత అస్సలు తినకూడదు. వెల్లుల్లి తినడం వల్ల కాలేయంపై చెడు ప్రభావం పడుతుంది. వెల్లుల్లి – ఆల్కహాల్‌లో ఉండే సమ్మేళనాలు కాలేయం, జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. వెల్లుల్లి, ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, మంట, యాసిడ్ రిఫ్లక్స్ వస్తాయి. గ్రీన్ టీ తో వెల్లుల్లిని తీసుకోకూడదు: వెల్లుల్లిని గ్రీన్ టీ తాగడానికి ముందు లేదా తర్వాత కొంతసేపటి వరకు తినకూడదు. గ్రీన్ టీ – వెల్లుల్లి రెండూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి కానీ వాటిని కలిపి తినడం వల్ల మీకు హాని కలుగుతుంది. గ్రీన్ టీలో కెఫిన్ ఉంటుంది. కాబట్టి వెల్లుల్లి తినడం వల్ల కడుపు మంట, అమ్లత్వానికి దారి తీస్తుంది.

## యాలకులు నోట్లో వేసుకుంటే..?



యాలకులు వంటకు మంచి రుచి, సువాసనను పెంచుతాయి. అంతేకాదు.. ఆరోగ్యానికి మేలు చేసే మసాలా దినుసుల్లో యాలకులు అతి ముఖ్యమైనవి అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. అంతేకాదు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. ఎన్నో పోషకాలతో నిండి వున్న ఈ యాలకులను ప్రతిరోజూ రాత్రి రెండు నోట్లో వేసుకున్నారంటే.. ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు.

యాలకుల్లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. పచ్చి యాలకులలో కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. యాలకులు నోటి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. నోటి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నవారు కూడా రోజు రెండు యాలకులు తింటే నోటి దుర్వాసన నుంచి ఉపశమనం కలిగిస్తుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో నిద్ర సరిగ్గా రాకపోయినా, నిద్రలేమి సమస్యలున్నా.. పచ్చి యాలకులు తినడం మంచిదని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. రాత్రి పడుకునే ముందు రెండు యాలకులను బాగా నమిలి తినేసి గోరువెచ్చని నీటిని తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయని అంటున్నారు. అంతేకాదు..బరువు తగ్గడానికి కూడా యాలకులు ఎంతగానో సహాయపడతాయంటున్నారు.. రాత్రి పడుకునే ముందు పచ్చి యాలకులు తింటే శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడం సులభం అవుతుంది. యాలకుల్లో ఉండే పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్, కాల్షియం బరువును నియంత్రించడంలో సహాయపడుతాయి. యాలకులు తినటం జీవక్రియను పెంచుతుంది. మానసిక ఒత్తిడిని నియంత్రించటంతోపాటు మూత్రపిండాల్లో రాళ్ళను కరిగిస్తాయి. ఉదర సంబంధిత వ్యాధుల నివారణకు యాలకులు చక్కని పరిష్కారంగా పనిచేస్తుంది. యాలకులతో ఒత్తిడి తగ్గుతుంది. మెదడులో సెరోటోనిన్ స్థాయిలను పెంచడం ద్వారా ఇది పనిచేస్తుంది. యాలకులలో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది మిమ్మల్ని తక్కువ తినేలా చేస్తుంది..ఫలితంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది .యాలకుల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి.. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాలకులలో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది మిమ్మల్ని తక్కువ తినేలా చేస్తుంది..ఫలితంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.


# సినిమా





సందీప్ స్కెచ్ మామూలుగా లేదు..

## స్పిరిట్ కోసం యానిమల్ హీరోయిన్‌ని పట్టుకొచ్చాడుగా..!




డార్లింగ్ ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. దాదాపు అరడజను సినిమాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. అయితే వీటన్నింటిలో కూడా అందరిలో ఆసక్తి పెంచుతున్న చిత్రం స్పిరిట్. ఇంకా షూటింగ్ కూడా స్టార్ట్ కాలేదు కానీ.. స్పిరిట్ గురించి ఓ రేంజ్‌లో చర్చలు జరుగుతున్నాయి. గతేడాది రిలీజైన కల్కి అరివీర భయంకర హిట్టు కొట్టడంతో.. ప్రభాస్ తర్వాత సినిమాలపై ఓ రేంజ్‌లో చర్చ నడుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలు ఫినిష్ అయ్యాక సందీప్ రెడ్డితో 'స్పిరిట్' చిత్రం చేయనున్నారు. ఈ మూవీ పూర్తి అయ్యాక నాగ్ అశ్విన్ తో కల్కి %-% 2 , ప్రశాంత్ నీల్‌తో సలార్ 2.. అలానే యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో ఒక సినిమా చేయనున్నట్టు సమాచారం స్పిరిట్ చిత్రాన్ని సందీప్ ఏ జానర్‌లో తెరకెక్కిస్తాడా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇందులో హీరోయిన్‌గా దీపిక పదుకొణేని ఎంపిక చేసినట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే దీపికా కండీషన్స్ తట్టుకోలేక ఆమె స్థానంలో యానిమల్ హీరోయిన్‌ని ఎంపిక చేశాడు సందీప్. భారీ యాక్షన్ ఎంటర్టైనర్?లో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్?గా నటించనున్నట్లు సందీప్ శనివారం సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్?కు హీరోయిన్ విషయంలో క్లారిటీ వచ్చేసింది. అయితే స్పిరిట్ సినిమాకు సంబంధించి అఫీషియల్?గా ఒక అనౌన్స్మెంట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. స్పిరిట్ అనేది ఇప్పుడు మనకు సింపుల్ వర్డ్‌లా అనిపిస్తుంది కానీ.. ఒక్క సారి సినిమా స్టార్ట్ అయ్యాక టైటిల్‌కు జస్టిఫికేషన్ అనిపిస్తుందని సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడం చూశాం. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా సందీప్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తుంది. ఈ సినిమాని దాదాపు 9 భాషల్లో తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తుంది. తాజాగా చిత్రంలో కథానాయిక త్రిప్తి డిమ్రీ అని అనౌన్స్ చేస్తూ ఆమె పేరును తెలుగుతో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ రాశారు. అంటే ఈ సినిమాని ఆ భాషలన్నింటిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమాతో ప్రభాస్ రేంజ్ ఎక్కడికో వెళ్లడం ఖాయం.

## విశాల్ ప్రియురాలి కొత్త సినిమా.. ట్రైలర్‌లో దుమ్మురేపిందిగా

సాయి ధన్సిక పేరు ఇప్పుడు సౌత్ ఇండియా చిత్రపరిశ్రమలో బాగా వైరల్ అవుతుంది. నటుడు విశాల్‌తో ఆమె ప్రేమలో ఉండటమే ఇందుకు కారణం. తాజాగా వారిద్దరూ అధికారికంగా తమ ప్రేమ విషయాన్ని ప్రకటించారు. అయితే, తాజాగా సాయి ధన్సిక నటించిన కొత్త సినిమా 'యోగి డా' నుంచి ట్రైలర్ విడుదలైంది. గౌతమ్ కృష్ణ దర్శకత్వం వహించిన యాక్షన్ తమిళ చిత్రంలో సాయాజీ షిండే, కబీర్ దుహాన్ సింగ్ నటించారు. శ్రీ మోనికా సినీ ఫిల్మ్స్ బ్యానర్‌పై వి సెంథిల్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ షేర్ చేసింది. భారీ యాక్షన్ సిన్స్‌లో పోలీస్ ఆఫీసర్‌గా సాయి ధన్సిక దుమ్మురేపింది. ఈ సినిమా కోసం డూప్ లేకుండానే రియల్‌గా ఆమె స్టంట్స్ చేశారట. రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన కబాలి మూవీతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది ధన్సిక.. అందులో ఆయన కూతురు (యోగి) పాత్రలో మెప్పించింది. ఇప్పుడు 'యోగి డా' టైటిల్‌తో తనే ప్రధాన పాత్రలో నటించింది. త్వరలో ఈ మూవీ విడుదల కానుంది.




## వరుణ్ తేజ్ - మేర్లపాక గాంధీ ప్రాజెక్ట్ తొలి షెడ్యూల్ పూర్తి!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హారర్-కామెడీ సినిమా నుంచి తాజా అప్‌డేట్ వచ్చింది. 'కొరియన్ కనకరాజు' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తొలి షెడ్యూల్ అనంతపురంలో విజయవంతంగా పూర్తయినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అనంతపురంలో జరిగిన ఈ షెడ్యూల్‌లో చిత్రబృందం ఒక అద్భుతమైన పాటను చిత్రీకరించింది. అంతేకాకుండా, ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన, ఆసక్తికరమైన సన్నివేశాలను షూట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ పూర్తైనట్లు ప్రకటించడానికి మేకర్స్ వరుణ్ తేజ్ ఉన్న ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ ఈ జూన్‌లో కొరియాలో ప్రారంభం కానుందని సమాచారం. ఇది ఒక ఇండో-కొరియన్ ప్రాజెక్ట్ కావడంతో, కొరియాలో చిత్రీకరణ కీలకమైన భాగంగా ఉంది. ఈ చిత్రంలో రితిక నాయక్ కథానాయికగా నటిస్తుండగా, సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మాణ భాగస్వామ్యంతో, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సహకారంతో ఈ సినిమా నిర్మితమవుతోంది. అధిక బడ్జెట్‌తో, భారీ స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. వరుణ్ తేజ్ అభిమానులతో పాటు, హారర్-కామెడీ జానర్ ఇష్టపడే ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

## 'షష్టి పూర్తి' ట్రైలర్.. మంచి ప్రయత్నం

'షష్టి పూర్తి' సినిమా ట్రైలర్ తాజాగా వచ్చేసింది. మంచి కంటెంట్‌తోనే ఈ సినిమాను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. 'లేడీస్ టైలర్' సినిమాతో మెప్పించిన రాజేంద్రప్రసాద్, అర్చన సుమారు 38 ఏళ్ల తర్వాత మరోసారి వారిద్దరూ కలిసి 'షష్టి పూర్తి' మూవీలో నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి విడుదలైన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ మూవీని పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మించారు. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందించారు. మంచి లవ్ ట్రాక్‌తో పాటు కుటుంబ విలువలకు పెద్ద పీఠ వేసినట్లు ట్రైలర్‌లో చూస్తే అర్థం అవుతుంది. రాజేంద్ర ప్రసాద్, అర్చన జంటతో పాటు రూపేష్, ఆకాంక్షా సింగ్ యంగ్ జంటగా మెప్పించనున్నారు. మే 30న ఈ చిత్రం విడుదల కానుంది.




# 200 మంది ఉగ్రవాదుల్ని లేపేశారు..

# మహిళా పైలట్లకు బిగ్ సెల్యూట్!

పహల్గాం దాడితో అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పింది భారత్. 9 ఉగ్రస్థావరాలపై అటాక్ చేసి 100 మందికి పైగా టెర్రరిస్టులను మట్టుబెట్టింది. ఆ తర్వాత ఎదురుదాడికి దిగిన పాకిస్థాన్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించారు మన సైనికులు. డ్రోన్లు, క్షిపణులతో పాక్ ఆర్మీ పోస్టులు, ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. దీంతో భయపడ్డ పాక్.. కాల్పులు ఆపండి మహాప్రభో అంటూ కాళ్ల బేరానికి వచ్చింది. ఇప్పుడు ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఆపరేషన్ సిందూర్ ముగిసిందని చాలా మంది అనుకుంటున్నారు. అయితే మన సైనికుల వీరగాథలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. మే 7వ తేదీన జరిపిన దాడిలో భారత మహిళా పైలట్లు ఏకంగా 200 మందికి పైగా టెర్రరిస్టులను లేపేశారని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరిలో 170 మంది టెర్రరిస్టులు, 42 మంది శత్రుదేశ సైనికులు ఉన్నట్లు స్పష్టం చేశాయి.

**వారిదే ప్రధాన పాత్ర!**



పాకిస్థాన్‌లోని కీలక ఉగ్రస్థావరాలు ముఖ్యంగా బహవల్‌పూర్‌లోని జైషే మహ్మద్ టెర్రర్ క్యాంప్ పూర్తిగా ధ్వంసమైందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాది మౌలానా మసూద్ అజహర్ కుటుంబంలోని చాలా మంది హతమయ్యారని పేర్కొంది. ఈ వైమానిక దాడుల్లో భారత మహిళా పైలట్లు కీలక పాత్ర పోషించారని వివరించింది. బ్రహ్మోస్ క్షిపణులు అద్భుతంగా పని చేశాయని స్పష్టం చేసింది. మే 7న జరిపిన దాడులతో పాటు మే 9, 10 తేదీల్లో పాకిస్థాన్‌లోని సర్గోదా, రహీం యార్ ఖాన్, నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌లపై జరిపిన దాడుల్లోనూ భారత మహిళా పైలట్ల పాత్ర ఎంతో కీలకమని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. దీంతో మహిళా పైలట్ల మీద ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. వారికి బిగ్ సెల్యూట్ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. ఇదీ ఇండియా పవర్ అని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని అధికారిక వర్గాలు చెప్పాయి. భద్రతా బలగాలు ఇంకా హైఅలర్ట్‌లో ఉన్నాయని వెల్లడించాయి.

# ట్రంప్.. మరో షాక్...

## 788 మంది భారతీయ విద్యార్థుల పరిస్థితేలంటి?

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. "హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది" అని నోయెమ్ లేఖలో రాశారు. హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హోదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు. హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన



వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు. డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుం టుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదు లపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరో పించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవి ద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే అనిపిస్తుందంటున్నారు నిపుణులు.

## అయోధ్యలో వేగంగా రామమందిర పనులు

# సప్త మందిర విభాగం నిర్మాణం పూర్తి

**లక్నో :** అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్టించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్టిస్తారు. రామ దర్భార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు దీరనున్నారు. ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రా రంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్టించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతా యి. ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడు కుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి పూర్తవుతుంది. దీని తరు వాత గేట్ నంబర్



11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవు తుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవు తుంది. దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు నృపేంద్ర మిశ్రా.

## శరవేగంగా కోవిడ్ వ్యాప్తి..

## ఆసుపత్రుల్లో హైఅలర్ట్



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనావైరస్ మరోసారి విజృంభిస్తోంది. ఈసారి కొత్త ఉపరకాల రూపంలో కలకలం సృష్టిస్తోంది. దాదాపు.. ఏడాదిన్నర తర్వాత పలు రాష్ట్రాల్లో కోవిడ్-19 కేసులు నమోదు అవుతున్నాయి. మరీ ముఖ్యంగా గ్రామీణేతర ప్రాంతాల్లోనే వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటోంది. జేఎన్.1 వేరియంట్ నుంచి పుట్టుకొచ్చిన మరో కొత్త వేరియెంట్లు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8.1 భారత్‌లో వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కొత్త కేసులు వెలుగు చూశాయి. ఏడాదిన్నర తర్వాత ఒడిషాలో కొత్త కేసు నమోదుకాగా, రాజధాని రీజియన్‌లో మూడేళ్ల తర్వాత కోవిడ్ కేసులు అత్యధికంగా నమోదు అయ్యాయి. కేరళలో గరిష్టంగా 273 కోవిడ్ కేసులు, కర్ణాటకలో 35, మహారాష్ట్ర ముంబైలో 95.. థానేలో 10, ఢిల్లీలో 23 కేసులు రికార్డయ్యాయి.

తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో బాధితులు చేరుతున్నప్పటికీ.. అధికారికంగా మాత్రం ప్రకటించడం లేదు. అదే సమయంలో కేంద్ర ఆరోగ్య శాఖ కూడా రాష్ట్రాల కోసం ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) జేఎన్.1 వేరియంట్‌ను దాని వేగవంతమైన వ్యాప్తి కారణంగా 'వేరియంట్ ఆఫ్ ఇంటరెస్ట్'గా వర్గీకరించింది. కానీ, ప్రస్తుతానికి 'వేరియంట్ ఆఫ్ కన్సర్న్'గా ప్రకటించలేదు. మరోవైపు.. శరవేగంగా కొత్త వేరియెంట్లు వ్యాప్తిస్తున్నప్పటికీ.. లక్షణాలు మాత్రం స్వలంగానే ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కొత్త ఉపరకాల లక్షణాలు సాధారణంగా గతంలోని ఒమిక్రాన్ వేరియంట్ల మాదిరిగానే ఉంటున్నాయి. గొంతు నొప్పి, తేలికపాటి దగ్గు, అలసట, జ్వరం వంటివి ప్రధాన లక్షణాలుగా కన్పిస్తున్నాయి. అయితే, డెల్టా వంటి పాత వేరియంట్లలో కనిపించిన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడినవారిలో అంతగా కనిపించడం లేదని వైద్యులు చెబుతున్నారు.

**భారీగా పెరుగుతున్న కరోనా, దేశంలో పెళ్లైఅలర్ట్..**

**ఆస్పత్రుల్లో హైఅలర్ట్**

కోవిడ్ బారినవారు నాలుగు రోజుల్లోనే కోలుకుంటున్నారని ఇండియా కరోనా ట్రాకర్ ఆధారంగా.. ఇండియా టుడే తన కథనంలో పేర్కొంది. హైదరాబాద్(తెలంగాణ)లో పేషెంట్ల కోసం ముందస్తుగా పరీక్ష చేసుకున్న ఓ వైద్యుడికి కోవిడ్ నిర్ధారణ అయ్యింది. అయితే ఆయన స్వల్ప జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత వైరస్ వ్యాప్తితో లక్షణాలు స్వలంగా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నప్పటికీ.. ముందస్తు జాగ్రత్తగా పలు రాష్ట్రాలు కోవిడ్-19 మార్గదర్శకాలను జారీ చేశాయి. మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, శుభ్రత.. వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరుతున్నాయి. ఆసుపత్రులలో పడకలు, ఆక్సిజన్, మందులతో ప్రత్యేక వార్డులను సిద్ధం చేస్తున్నాయి. అయితే అధిక ప్రమాదం ఉన్నవారు (వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు) బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## చల్లని కబురు..




తిరువనంతపురం: దేశంలో రైతులకు శుభవార్త. నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. సాధారణం కన్నా 8 రోజులు ముందుగానే ఈ రుతుపవనాలు కేరళలో ప్రవేశించాయి. ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రుతు పవనాల ఎఫెక్ట్‌తో కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక, నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలుల కారణంగా భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. దీంతో, మున్సిపల్ శాఖ సిబ్బంది రోడ్లపై విరిగిపడిన చెట్లను తొలగిస్తున్నారు.

## పాక్ సరిహద్దుల్లో విండోషేడ్స్ మూసి ఉంచాలి..

## కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ వైమానిక స్థావరాల్లో, మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత సరిహద్దుల వద్ద విమానాల టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విండో షేడ్స్‌ను మూసివేయాలని వాణిజ్య విమానాలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శనివారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. కిటికీలను వస్త్రంతో మూసి ఉంచటాన్ని విండో షేడ్స్ మూసి వేయడంగా వ్యవహరిస్తారు. విమానాలు 10 వేల అడుగుల పైకి వెళ్లేంత వరకూ, ల్యాండింగ్ సమయంలో అంతే ఎత్తుకు దిగిన తర్వాత ఈ నిబంధన వర్తిస్తుందని, ఎమర్జెన్సీ ఎగ్జిట్ కిటికీలకు మాత్రం ఈ నిబంధన వర్తించదని డీజీసీఏ ఆ ఆదేశాల్లో పేర్కొంది. విమానాల్లో రాకపోకలు సాగించే సమయంలో సైనిక స్థావరాల వద్ద ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి ప్రయాణికులను అప్రమత్తం చేయాలని కూడా డీజీసీఏ కోరింది. సెక్యూరిటీ ప్రోటోకాల్ దృష్ట్యా ఈ చర్యలు అనివార్యమని, వీటిని ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన లీగల్ చర్యల గురించి కూడా ప్రయాణికులకు వివరాలించాలని విమానయాన సంస్థల నిర్వాహకులకు స్పష్టం చేసింది. డిఫెన్స్ ఎయిర్‌పోర్ట్‌ల నుంచి ఆపరేట్ చేస్తున్నప్పుడు సిబ్బంది భద్రత, సెక్యూరిటీ రిస్క్‌పై స్టాంటర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను అమలు చేయాలని ఆపరేటర్లకు డీజీసీఏ సూచించింది. ఆపరేషన్ సేఫ్టీతో పాటు ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణ పరమైన సమాచారాన్ని షేర్ చేయకుండా నిరోధించేందుకు తాజా చర్యలు ఉపకరిస్తాయని పేర్కొంది. ముఖ్యంగా లెహ్, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, ఆదంపూర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నల్, జోథ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలి, మహరాజ్‌పూర్, గోరఖ్‌పూర్, భుజ్, లొహెగావ్, గోవా (డాబోలిమ్), వైజాగ్‌లోని విమానాశ్రయాలు కచ్చితంగా ఈ ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని తెలిపింది. ఇండియా, పాక్ ఉద్రిక్తతల నడుమ పలు సెన్సిటివ్ ఎయిర్ బేస్‌లతో సహా నార్త్, సెంట్రల్, వెస్టర్న్ ఇండియాలోని 32 విమానాశ్రయాలను ఇటీవల కొద్దికాలం మూసి ఉంచారు. అయితే ఇప్పుడు ఫ్లయిట్ ఆపరేషన్లు పునరుద్ధరించినప్పటికీ భద్రతా ఆందోళనలు కొనసాగుతున్నాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.